


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 31-10-2017 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 47 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# గంజాయి సాగు రహిత రాష్ట్రంగా ఏపీ

- గంజాయి సాగు ఎగుమతితో రాష్ట్రంపైనున్న అపకీర్తిపోయేందుకు చర్యలు
- నెల రోజుల ప్రత్యేక డ్రైవ్‌నకు నేడే శ్రీకారం
- శాటిలైట్ చిత్రాలు, డ్రోన్లతో గంజాయి సాగు ప్రాంతాల గుర్తింపు
- విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల్లోని 11 మండలాల్లో 10 వేల ఎకరాల సాగు అంచనా
- 11 మండలాలకు 11 టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు .. ఒక్కొక్క టీమ్‌లో 35 మంది సిబ్బంది
- సాగుచేస్తున్న భూముల ఆర్‌ఓఎఫ్., డి-పట్టాల రద్దుకు సిఫార్సు
- ప్రైవేటు భూముల వ్యక్తులపై పోలీసు కేసుల బనాయింపునకు చర్యలు
- గిరిజనులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు
- గంజాయి సాగు దుష్ఫలితాలను గిరిజనులకు తెలిపేందుకు కళాజాతలు
- గంజాయి సాగు ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నెంబరు 1800-425-4888, / 9603165915
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ పి. లక్ష్మీనరసింహం



విశాఖపట్నం: గంజాయి సాగు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగ్గట్టుగా నెల రోజుల కార్యాచణ ప్రణాళిక అమలుకు నేడే శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ పి. లక్ష్మీ నరసింహం తెలిపారు. సోమవారం స్థానిక పోలీసు బ్యారెక్స్‌లోని పోలీసు సమావేశ మందిరంలో ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ, ఐటిడిఎ, అటవీ శాఖల అధికారులతో ఆయన సమావేశమై కార్యాచరణ ప్రణాళిక అమలుపై సమగ్రంగా చర్చించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్‌ఫోర్& టీమ్‌లు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గంజాయి సాగు, ఎగుమతుల్లో రాష్ట్రంపై పడిన అపకీర్తి విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారన్నారు. దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యానికి ఈ అపకీర్తి ఎంతో విఘాతం కల్పిస్తున్నట్లు ఆయన పరిగణించారన్నారు. గంజాయి సాగు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఆ కమిటీ నిర్ణయం మేరకు రేపటి నుండి నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో తరువాయి 2లో

## రాజధానిలో
# రైతే తొలి పౌరుడు

- భూములిచ్చిన రైతులకు కృతజ్ఞతలు
- రైతులకు సింగపూర్ టూర్
- కొత్త నగరంలో 7 టవర్లు
- సీఎం చంద్రబాబు



అమరావతి: ఏపీ రాజధానికి భూములు ఇచ్చిన రైతులు సోమవారం సింగపూర్ పర్యటనకు బయలుదేరనున్నారు. మూడు విడతలపాటు వంద మందికి పైగా రైతులను సింగపూర్‌కు సీఆర్‌డీఏ తీసుకువెళ్లనుంది. తొలివిడతగా 34 మంది రైతులు సింగపూర్ టూర్‌కు వెళ్లనున్నారు. రైతు బృందం సింగపూర్ యాత్రను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రైతులు జీవితాలు బాగుంటాయాని హామీ ఇచ్చానని, ఆ హామీని నమ్మి ఎంతోమంది రైతులు రాజధానికి భూములు ఇచ్చారని అన్నారు. రాజధానిలో రైతే తొలి పౌరుడని ఆయన అన్నారు.

రాజధానిపై వైసీపీ చేసిన కుట్రలను రైతులు తిప్పికొట్టారని చంద్రబాబు కొనియాడారు. రాజధానిని అడ్డుకోవడానికి వైసీపీ ప్రయత్నించిందని ఆయన విమర్శించారు. డబ్బులు ఇచ్చి కోర్టుల్లో కేసులు కూడా వేయించారని అన్నారు. రాజధాని రైతులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని, పరిపాలన నగరం ఆకృతులు తుదిదశకు వచ్చాయని సీఎం తెలిపారు. రాజధానిలో కార్యాలయాల కోసం 7 టవర్లు నిర్మిస్తామని, రాజధానికి వచ్చేవారితో పోటీపడే స్థాయికి రైతులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఎదగడానికి సంపద అవసరం లేదని, సంకల్పం ఉండాలన్నారు.

వ్యాపారాల్లో ఎదిగేందుకు అన్ని విధాలుగా అవకాశాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### అమరావతి టు సింగపూర్ ప్రారంభమైన రైతు యాత్ర

వ్యవసాయంలో నూతన మెళుకువలను తెలుసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతానికి చెందిన రైతులు సింగపూర్ యాత్రకు బయలుదేరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సింగపూర్ రైతు యాత్రను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. మొత్తం 34 మంది రైతులు తొలివిడతగా సింగపూర్ వెళ్లనున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అన్ని ఏర్పాట్లు చేసింది. అమరావతి నుంచి హైదరాబాద్‌కు ఏపీఎస్ ఆర్టీసీ వోల్వో బస్సులో బయలుదేరిన రైతులు.. సోమవారం తరువాయి 2లో

## రేవంత్ వ్యాఖ్యలపై
# యనమల స్పందన



హైదరాబాద్: తెలంగాణ తెదేపా మాజీ నేత రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై ఏపీ మంత్రి యనమల రామకృష్ణుడు స్పందించారు. తనకు తెలంగాణలో కాంట్రాకులుంటే వాటిని రేవంత్‌రెడ్డి తీసుకోవచ్చని, ఒకవేళ కాంట్రాక్టులపై కమీషన్ వచ్చినా వాటినీ తీసుకోవచ్చని చెప్పారు. పార్టీ నుంచి వెళ్లడానికే రేవంత్ తనపై ఆరోపణలు చేశారేమో? అని మీడియాతో అన్నారు.

తెదేపాకు, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతున్న సంగతి తెలిసిందే.

కొద్దిరోజుల క్రితం ఇదే విషయమై కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌ను కలిసేందుకు ఆయన దిల్లీ వెళ్లారని ప్రచారం జరిగింది. అప్పట్లో దీనిపై రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ తెదేపా నేతలపై మండిపడ్డారు. యనమలకు కేసీఆర్ కాంట్రాక్టు ఇచ్చారని ఆరోపించారు.

## ఆరు ఎంఓయూ పత్రాలపై
# భారత్-ఇటలీ సంతకాలు




న్యూఢిల్లీ: ఇటలీ ప్రధాని పాలో జెన్టిలోనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సోమవారంనాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ఇరుదేశాల మధ్య 6 ఎంఓయూలపై సంతకాలు జరిగాయి. ఉగ్రవాదంపై సమష్టి పోరుకు ప్రతినబూనాయి. ఇరు దేశాల మధ్య పెట్టుబడుల సహకారాన్ని మరింత విస్తృతం చేయడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. 12 మంది భారత, ఇటలీ వాణిజ్యవేత్తలు ఇందులో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సంయుక్త సమావేశంలో ఆ వివరాలను తరువాయి 2లో

# పీఎఫ్ నిబంధనల్లో కీలక మార్పులు

న్యూఢిల్లీ: ఎన్ఎస్‌సీ, పీపీఎఫ్ వంటి చిన్నమొత్తాల పొదుపు పథకాల్లో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. ఖాతాదారులు తమ వ్యక్తిగత హోదాను ఎన్నారైలుగా మార్చుకున్న పక్షంలో.. మెచ్యూరిటీ తీరకముందే వారి ఖాతాలు మూసివేయనున్నట్టు కేంద్ర వెల్లడించింది.

ఈ నెల మొదట్లోనే దీనిపై గెజిట్ నోటిఫికేషన్ వెలువడింది. 1968 పీపీఎఫ్ పథకానికి చేపట్టిన సవరణ ప్రకారం.. ఈ పథకం కింద ఖాతా తెరిచిన పౌరులు, మెచ్యూరిటీ సమయానికి ముందు నాన్ రెసిడెంట్లుగా మారితే, ఎన్నారైలుగా మారిన రోజే వారి ఖాతాలు కూడా మూసివేయడం జరుగుతుంది.. అని పేర్కొన్నారు. మూసివేసిన సదరు ఖాతాలకు కూడా ఆ రోజు దాకా తరువాయి 2లో


# అన్ని పెట్రోల్ బంకుల్లో టాయిలెట్స్ నిర్వహణ తప్పనిసరి

## ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.సృజన

విశాఖపట్నం: జివిఎంసి పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో టాయిలెట్స్ నిర్వహణ తప్పనిసరని ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో పెట్రోల్ బంకు యజమానులుతో జివియంసి కమిషనర్ హరి నారాయణన్, ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.సృజన, స్వచ్ఛ భారత్ మిషన్ - ప్రజల కోసం బంకుల్లో టాయిలెట్స్ వినియోగించేలా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మట్లాడుతూ మొత్తం 72 బంకుల్లో 62 బంకులలో మరుగుదొడ్లు ఉన్నాయని, మిగిలిన 10 బంకుల యజమానులు సత్వరం తరువాయి 2లో




## టేకిట్ ఈజీ




నోట్ల రద్దు ఎఫెక్ట్ ఈ పదిరూపాయల కాయిన్ పై పడింది... చెల్లుబాటవుతుంది అన్నా... బిచ్చగాళ్ళూ తిరస్కరిస్తున్నారు !!

# రేవంత్ ఆత్మీయ సభ అనూహ్యం

## నేడు కాంగ్రెస్‌లో అధికారిక చేరిక ఆయనవెనుకే పలువురు టీడీపీ ముఖ్యులుకూడా!

### టీ కాంగ్రెస్ చీఫ్ ఉత్తమ్ హాజరు



హైదరాబాద్ : ఇంకా అధికారికంగా కాంగ్రెస్ కండువా కప్పుకోకముందే రేవంత్ రెడ్డికి టీపీసీసీ నేతలు ఎల్లడలా మద్దతు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో రేవంత్ నిర్వహించిన ఆత్మీయులతో మాట-ముచ్చట సభకు టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి హాజరయ్యారు.

ఉత్తమ్‌తోపాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు కూడా రేవంత్ సభలో పాల్గొనడం గమనార్హం. ఆత్మీయుల ముచ్చటలో మాట్లాడిన వేం నరేందర్ రెడ్డి.. తాము ఇప్పుడు, ఎప్పుడూ రేవంత్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు.

**నేడు అధికారిక చేరిక**

ఆత్మీయ ముచ్చట అనంతరం నేరుగా ఢిల్లీకి వెళ్లనున్న రేవంత్‌రెడ్డి.. మంగళవారం) రాహుల్ గాంధీ తరువాయి 2లో

# సిఆర్‌సి ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన

రావులపాలెం: పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని రావులపాలెం సిఆర్‌సిలో కార్తీక వనసమారాధన కార్యక్రమం అధ్యక్షులు మల్లిడి కనికిరెడ్డి, సిఆర్‌సి రూపశిల్పి డా॥ గొలుగూరి వెంకటరెడ్డి (విక్టరి)ల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పలువురు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యదర్శి కర్రి అశోక్‌రెడ్డి దంపతులు ఉసిరిచెట్టువద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయని, ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనం చేయడం వల్ల మంచి ఆరోగ్యాన్ని సైతం పొందుతారని వారు అన్నారు. అనంతరం సిఆర్‌సి కళాప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా స్థానిక లిటిల్‌ఫ్లవర్ స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. చిన్నారి భమిడిపాటి మాధురి, హరిణి లు చేసిన నృత్యప్రదర్శనలు, రిటైర్డ్ డిఎస్పీ పడాల జల్దారెడ్డి ఆలపించిన ఘంటసాల పాటలు ప్రేక్షకుల్ని మంత్రముగ్దుల్ని చేసాయి. మండపేట ఆర్కెస్ట్రావారిచే ప్రదర్శించిన మిమిక్రీ, మధుర సంగీతాలు చూపరులను కట్టిపడేసాయి. ఈ సంధర్భంగా వారికి సిఆర్‌సి నిర్వాహకులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి సిఆర్‌సి సభ్యులు కుటుంబసమేతంగా హాజరై ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు ఈ కార్యక్రమంలో ఎంపిపి కోట చెల్లయ్య, జడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, బిజెపి జిల్లాకార్యవర్గ సభ్యులు కంకటాల వెంకటరత్నం(నాని), చాంబర్ అధ్యక్షులు కర్రి సుబ్బారెడ్డి, కర్రి నాగిరెడ్డి, తేతలి పద్మనాభరెడ్డి, కుడిపూడి శ్రీనివాస్, మల్లిడి తిరపారెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, డి. వెంకటరెడ్డి, ఎస్సై సిహెచ్. విద్యాసాగర్, లిటిల్‌ఫ్లవర్ స్కూల్ డైరక్టర్ పివిఎస్ సూర్యకుమార్, పివివి లక్ష్మి, సిఆర్‌సి డైరెక్టర్లు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సెంటర్లకు వంటపాత్రలు అందజేత

ఆలమూరు : మండల పరిధి పెదపళ్లలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో సర్పంచ్ ఉల్లూరి లక్ష్మీ సత్యనారాయణ చేతులు మీదుగా అమృతహస్తం పథకంలో భాగంగా పంచాయితీ నిధులు రూ.15వేలుతో కొనుగోలు చేసిన వంటపాత్రలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఏడిద మెహెర్‌ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు ఎస్.టి. శ్యామవల్లీ, కార్యదర్శి ఎస్.వీర్రాజు, అంగన్ వాడీ టీచర్స్ ఎన్. వెంకటరమణ, కె.అనంతలక్ష్మి, వై.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రావిచెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవంగా పూజలు అందుకొంటున్న సత్యదేవుని రాజగోపురం ఎదురుగా ఉన్న రావిచెట్టు సత్యదేవునితో సమానమైన పూజలు అందుకొంటుంది. ఈ రావిచెట్టు సత్యదేవుని ఆవిర్భావం నుండి ఇక్కడ ఉండేదని పూర్వికులు చెబుతుంటారు. ఈ రావిచెట్టు చుట్టూ ప్రదక్షిణము చేయడంద్వారా సకల కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసము. నవ దంపతులు తమ సంతాన ప్రాప్తి కోసం ఇక్కడ పసుపు వస్త్రాలును ఈ చెట్టుకు కడుతూ ఉంటారు.కార్తీక మాసం సందర్భంగా రత్నగిరికి విచ్చేసే భక్తులు కార్తీక దీపాలు వెలిగించుకొంటు తమ కోర్కెలు తిరాలని ఈ రావిచెట్టుకు పూజలు చెస్తుంటారు.

# బిజెపికి ఆకర్షితులవుతున్న మహిళలు



రావులపాలెం : కొమరాజులంకలో బిజెపి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తలారి లలిత అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జివిఎస్ లక్ష్మి తులసి, జిల్లా కార్యవర్గ సభ్యులు కంకటాల వెంకటరత్నం పాల్గొన్నారు. ఈ సందర్భముగా ప్రధానమంత్రి నరేంద్రమోడి చేస్తున్న అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కొమరాజులంక గ్రామానికి చెందిన 100 మంది మహిళలు బిజెపి పార్టీలో చేరారు. వీరిని కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షురాలు లక్ష్మితులసి మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు గ్రామస్థాయిలో ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళా కార్యకర్తలకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు పాలూరి జయప్రకాష్ నారాయణ, గోనెమడతల కనకరాజు, గంధ్రోతు వీర గోవిందరావు, జనిపిరెడ్డి తాతారావు, గంధం వీరభద్రం, నందం లక్ష్మి, ద్వారంపూడి సీతారత్నం, వి. పద్మ, సబ్బెళ్ళ వరలక్ష్మి, కొవ్వూరి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

### 29వ వార్డును

# అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం

### ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : 29వ వార్డును అభివృద్ధి పథంలో పడిపిస్తున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రకటించారు. 29వ వార్డులో ఈ రోజు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగితెలుసుకున్నారు. రూ. 10 కోట్లతో మోడ్రన్ రైతుబజార్ నిర్మిస్తున్నామని దీనివలన ఎంతోమంది పేదలకు జీవనోపాది దొరుకుతుందన్నారు. రైతుబజార్ పరిసర ప్రాంతాలు ఒక్కప్పుడు మురుగుకూపాల్లా ఉండేవని అటువంటి ప్రాంతాన్ని సమూలంగా మార్చేశామన్నారు. రెగ్యులర్‌గా పూడికలు తీయిస్తున్నామన్నారు. ఈ ప్రాంతాన్ని అత్యంత సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. పారిశుద్ధ్య మెరుగుకు స్థానికులు సహకరించాలని కోరారు. త్వరలో ఇక్కడో సామాజిక భవనం కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు.

# రత్నగిరికి పోటెత్తిన భక్తులు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని కార్తీకమాసము రెండవ సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామివారి వ్రతమాచరించి దర్శించారు. అయితే భక్తులు రద్దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు రాత్రి ఒంటి గంట నుండే వ్రతాలు,సర్వ దర్శనాలు ప్రారంభించారు.అయితే స్వామివారి దర్శనానికి ఉచిత దర్శనానికి మూడు గంటలు ప్రత్యేక దర్శనానికి రెండు గంటల సమయం వరకు భక్తులు వేచి ఉండాల్సి వచ్చింది.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సత్యదేవ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్,ఎన్ సిసి విద్యార్థులు, శ్రీ సత్యసాయి సేవా సంఘం సభ్యులు సేవలందించారు. సోమవారం శ్రీ స్వామివారి వ్రతాలు సుమారు 10,000 వరకు అయ్యాయని అంచనా. అలాగే స్వామివారిని 50,000 వేల మంది భక్తులు దర్శించారు.

# సంక్షేమ పథకాలు అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వం విఫలం

విశాఖపట్నం : పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వం విఫలం చెందిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్తలు సనపల చంద్రమౌళి, సత్తిరామకృష్ణరెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా 39వ వార్డు మాధవధార ఉడాకాలనీలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త సనపల చంద్రమౌళి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్ధానాల ప్రకారం పేద ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేటట్లు కృషి చేయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముద్రించిన కరపత్రాలను ఇంటింటా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 39వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్‌రెడ్డి, శ్రీను, జి.శరత్, పప్పల సునీత, మాలతి, రోహిణి, బోండనల్లి మురళీ, దుర్గా, బాల తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో రొమ్ము కేన్సర్‌పై వైద్య శిబిరం

రావులపాలెం : రావులపాలెం మండలం, ఊబలంకలో రాజానగరం జిఎస్ఎల్ క్యాన్సర్ ఆసుపత్రి డాక్టర్లచే రొమ్ము కేన్సర్ నిర్ధారణ, నివారణపై అవగాహనా కార్యక్రమం సత్యసాయి సేవాకేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిఎస్ఎల్ కేన్సర్ ఆసుపత్రి వైద్యులు డి. చంద్రశేఖర్, కె.వి.ఎల్. అనూష లు పాల్గొన్నారు. ఈ సందర్భముగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రొమ్ము కేన్సర్‌ను ముందుగా గుర్తించి ప్రారంభ దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు, కేర్సర్ రాకుండా నిరోదించాలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 45 మందికి పరీక్షలు నిర్వహించగా 20 మందిని రిఫరల్ కేసులుగా గుర్తించి తదుపరి వైద్యం నిమిత్తం జిఎల్ఎల్ ఆసుపత్రికి పంపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ పార్ధసారథి, చిన్నం కనికిరెడ్డి, మేడపాటి భాస్కరరెడ్డి, వి. బంగారయ్య, మేడపాటి సూరపరెడ్డి, కొవ్వూరి సత్యం, మన్యం పర్వత వర్ధనరావు, మేడపాటి చంటబ్బు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### ఎపి ఎమ్ఆర్‌పిఎస్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్.ఎస్. రాజు మాదిగ

రావులపాలెం : ఎస్‌సిలను ఎబిసిడిలుగా వర్గీకరిస్తానన్న హామీని అమలు చేయాలని ఎపి ఎమ్ఆర్‌పిఎస్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్.ఎస్. రాజు మాదిగ డిమాండు చేసారు. స్థానిక ఇందిరాకాలనీ కమ్యూనిటీ హాలు నందు బుంగా సంజయ్ మాదిగ అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్.ఎస్. రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం 2014 ఎన్నికల హామీలో భాగంగా ఎస్‌సిలను ఎబిసిడిలుగా వర్గీకరణ చేసి మాదిగలకు పెద్ద మాదిగనవుతానని సిఎమ్ చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాన్ని మరచి మాదిగలను మోసగించారని ఎద్దేవా చేసారు. వర్గీకరణ విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వని పక్షంలో స్పష్టమైన హామీ ఇవ్వని పక్షంలో ఎమ్ఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అసెంబ్లిని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి పిప్పర సంపతరావు, బొమ్ము ఇశ్రాయేలు, ఉప్పలపాటి నెపోలియన్ తదితరులు పాల్గొన్నారు.

# వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర పరీక్షలు




కాకినాడ : ప్రముఖ కంటి ఆసుపత్రి వాసన్ ఐ కేర్ కాకినాడ ఆధ్వర్యంలో సుమారు 200మంది ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. సోమవారం స్థానిక రేచర్లపేట రైల్వేగేటు వద్ద ఉన్న పరిశుద్ధాత్మ క్రీస్తు దేవాలయం ఆవరణలో పేదలకు ఉచితంగా వాసన్ ఐ కేర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జి.ఆనంద్ పర్యవేక్షణలో ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మహరాజ్ భూషణ్‌లు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసన్ ఐకేర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఆనంద్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షా శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా కంప్యూటర్‌పై కంటి పరీక్షలు నిర్వహించడం చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా రేచర్లపేటలో ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందనీ, ఈ శిబిరంలో సుమారు 200 మందికి కంటి పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. మరిన్ని పరీక్షలు అవసరమైన వారికి వాసన్ ఐ కేర్ ఆసుపత్రికి సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ ఆసుపత్రి టెక్నిషియన్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రేవంత్ ఆత్మీయ సభ అనూహ్యం

సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి అధికారికంగా చేరనున్నారు. ఆయనతోపాటు పలువురు టీడీపీ ముఖ్యులు కూడా కాంగ్రెస్‌లో చేరతారు.

## పీఎఫ్ నిబంధనల్లో కీలక మార్పులు

మాత్రమే వడ్డీ చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు.

పోస్టల్ శాఖ అందిస్తున్న ఎన్ఎస్‌సీ, పీపీఎఫ్, నెలవారీ ఆదాయ పథకం సహా పలు డిపాజిట్లు, పథకాల్లో ఎన్నారైలకు అవకాశం లేదు. దీనిపై కొందరు మీడియా ప్రతినిధులు సంబంధిత అధికారులను ప్రశ్నించగా... తపాలా శాఖ పథకాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్నారైలను ఎందుకు అనుమతించడంలేదో తమకు స్పష్టత లేదని పేర్కొనడం గమనార్హం.

## రాజధానిలో రైతే తొలి పొరుడు

రాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో సింగపూర్ వెళ్తారు.

సింగపూర్ రైతు యాత్రను ప్రారంభించిన సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాజధాని ప్రాంత రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. రాజధాని నిర్మాణాన్ని అడ్డుకోవాలని వైసీపీ కుట్రలు చేసిందని ఆరోపించారు. వైసీపీ నేతలు ఎంత రెచ్చిగొట్టినా రాజధాని కోసం రైతులు భూములు ఇచ్చారని చంద్రబాబు గుర్తు చేశారు. ల్యాండ్ పూలింగ్ విధానం రైతులకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. నిన్నటి రైతులు నేడు వ్యాపారవేత్తలు అవుతున్నారని సీఎం తెలిపారు. సింగపూర్‌లో వ్యవసాయానికి వినియోగిస్తున్న అధునాతన టెక్నాలజీ గురించి రైతులు తెలుసుకోవాలనే ఉద్దేశంతో వారిని అక్కడికి పంపపుతున్నట్లు చెప్పారు.

కాగా, ఈ రైతుల బృందం నాలుగు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటన కోసం రూ. 40 లక్షలు బడ్జెట్ కేటాయించినట్లు సీఆర్‌డీఏ కమిషనర్ గతంలో వెల్లడించారు. వారికి సింగపూర్‌లో బస, ఆహారం, ప్రయాణం తదితర ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. అయితే సింగపూర్‌కి రానూపోనూ విమాన ప్రయాణ చార్జీలు, వీసా చార్జీలను రైతులే భరించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఒక్కొక్కరి కోసం రూ. 30,000 వరకూ ఖర్చు పెడుతోంది. విమాన చార్జీలు, వీసా ఫీజుల కోసం మరో రూ. 25,000 నుంచి రూ. 30,000 వరకూ రైతులు భరించాల్సి ఉంటుంది. అయితే సింగపూర్ యాత్రకు చాలా మంది రైతులు ఆసక్తి చూపించారు. సుమారు 130 మంది దరఖాస్తు చేసుకోవడంతో విడతల వారీగా వారిని సింగపూర్ పంపుతున్నారు.

## గంజాయి సాగు రహిత రాష్ట్రంగా ఏపీ

విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలోని 11 ఏజెన్సీ మండలాల్లోని 158 గ్రామాల్లో సుమారు 10 వేల ఎకరాల్లో గంజాయి సాగు జరుగుతున్నట్లు అంచనా వేయడం జరిగిందన్నారు. విశాఖ జిల్లాలోని పెదబయలు, ముంచింగిపుట్, జి.కె.వీధి, చింతపల్లి, డుంబ్రిగుడ, జి. మాడుగుల, పాడేరు, హుకుంపేట, అనంతగిరి మరియు తూర్పు గోదావరి జిల్లాలోని వై. రామవరం, రౌతులపూడి మండలాల్లో గంజాయి సాగు జరుగుతున్నట్లుగా గుర్తించామన్నారు. ఈ సాగును సమూలంగా నిర్మూలించేందుకు ఒక సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించి 319 ఎకరాల్లోని 18 లక్షల 50 వేల గంజాయి మొక్కలను నాశనం చేశామని ఆయన తెలిపారు. ఈ పైలెట్ ప్రాజెక్టు అమల్లోని అనుభవాలను క్రోడీకరిస్త ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించామన్నారు. ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ల నేతృత్వంలో 11 టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కొక్క టీమ్‌లో ఎక్సైజ్, పోలీసు, అటవీ, రెవెన్యూ, ఐటిడిఎ, శాఖల అధికారులు సిబ్బంది కలిసి మొత్త 35 మంది ఉన్నారన్నారు. అడ్రిన్ అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ గంజాయి సాగు చేసే ప్రాంతాల శాటిలైట్ చిత్రాలను అందజేస్తున్నదని, వాటి సాయంతో ఆ ప్రాంతాల్లో ఈ బృందాలు పర్యటించి గంజాయి సాగును నాశనం చేస్తామన్నారు. కొండపై, వెళ్లడానికి వీలు లేని ప్రాంతాలోల జరిగే సాగును గుర్తించేందుకు డ్రోన్లను వినియోగిస్తాని ఆయన తెలిపారు. ఆర్ఓఎస్ఆర్ డి పట్టాల భూముల్లో ఈ సాగు జరుగుతున్నట్లు గుర్తిస్తే ఆయా పట్టాల రద్దుకు సిఫార్సు చేస్తామన్నారు. ఒక వేళ ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూములైతే, సంబంధిత వ్యక్తులపై కేసులు పెడతామన్నారు. తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక డ్రైవ్‌లో గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించిన గిరిజనులను హెచ్చరించి వదిలేస్తామన్నారు. తదుపరి వారి ప్రవర్తనలో మార్పు రానట్లైతే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గంజాయి సాగు వల్ల ఉత్పన్నమయ్యే దుష్ఫలితాలను, ప్రభావాలను, చట్టపరంగా తీసుకునే చర్యలను గిరిజనులకు పలు కళారూపాల ద్వారా వివరిస్తామన్నారు. వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఉద్యానవన పంటల సాగుకు సహకరిస్తామని ఆయన తెలిపారు. తగినన్ని నిధులు ప్రభుత్వం మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందని, ఎటువంటి నిధుల కొరత లేదని ఆయన తెలిపారు. గంజాయి సాగు వివరాలను టోల్‌ఫ్రీ నెం. 1800 - 425-4868 - 9603165915కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని ఆయన తెలిపారు.

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే ప్రాంతాల వారీగా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని అమలుకు సిద్ధం చేశామన్నారు. ముందస్తు ప్రణాళికలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలుపర్చి గంజాయి సాగు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు.

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జి. సృజన మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం పరంగా అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

డిఐజి శ్రీకాంత్, పోలీసు సూపరింటెండెంట్ రాహుల్‌దేవ్ శర్మ, ఐటిడిఎ పిఓ రవి పట్టంశెట్టి, అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ రాహుల్ పాండే, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ బాబ్జిరావు తదితరులతో పాటు విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలో రెవెన్యూ, అటవీ, పోలీసు, ఎక్సైజ్, ఐటిడిఎ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఆరు ఎంఓయూ పత్రాలపై భారత్-ఇటలీ సంతకాలు

ఉభయనేతలూ వెల్లడించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, భారత్, ఇటలీ మధ్య పరస్పర సహకారానికి సంబంధించిన అంశాలపై తాము ఈ సమావేశంలో వివరంగా చర్చించామని, ఉగ్రవాదం సమష్టి పోరు, సైబర్ సెక్యూరిటీకి ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయని చెప్పారు. పర్యాటకం, ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు మరింత విస్తృతం చేయాలని కూడా తాము నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. రైల్వే రంగంలో భద్రత, ఇంధనం రంగం, సాంస్కృతిక సహకారం, ఇటలీ ట్రేడ్ ఎజెన్సీ, ఇన్వెస్ట్ ఇండియా మధ్య పరస్పర పెట్టుబడులు వంటి ఆరు ఎంఓయూలపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

ఇటలీ ప్రధాని భారత్‌లో పర్యటించడం దశాబ్ద కాలం తర్వాత ఇదే ప్రథమం. చివరిసారిగా 2007 ఫిబ్రవరిలో రోమనో ప్రోడి ఇండియాలో పర్యటించారు. తాజాగా పాలో జెన్టిలోనీ తన భార్య, 15 మంది

# జక్కంపూడి అరెస్టును నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన




విశాఖపట్నం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు తనయుడు జక్కంపూడి రాజా అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం సాయంత్రం వైసీపీ విశాఖ యువజన విభాగం విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం ప్రాంగణంలో పోలీసుజులుం నశించాలి అని నినాదాలుచేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి కొవ్వొత్తులతో శాంతియుత ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాజీవ్‌గాంధీ మాట్లాడుతూ పోలీసుల పైశాచికత్వానికి నిదర్శనం ఈ ఘటన అన్నారు. విజయ్‌సాయి రెడ్డి డిమాండ్ చేసినట్లు సదరు ఎస్ఐని విధులనుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆల్లశివగణేష్, చెట్టి వినయ్, చెట్టిబోయిన విజయ్, బండి దేవుడు, లంక శ్రీనివాసు, శ్రీహరిరెడ్డి, ఈతలపాక శ్యామ్‌ప్రసాద్, రెడ్డి శ్రీను, సీతారెడ్డి, అనిల్, మహేశ్, మురళిరెడ్డి, శ్రీను, దర్గా, జిలాని, సరసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు

## ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.సృజన

విశాఖపట్నం: ఉక్కు మనిషి సర్ధార్ వల్లబ్‌భాయి పటేల్ జయంతి పురస్కరించుకుని మంగళవారం జిల్లావ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జి.సృజన తెలిపారు. జాతీయ ఐక్యతను గట్టిగా సమర్థిస్తూ హైదరాబాదు, జునాగడ్ లాంటి సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడానికి గట్టిగా కృషి చేసిన ఆ మహోన్నత వ్యక్తి సంస్మరణార్థం ఈ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా, డివిజనల్ కేంద్రాల్లోనూ జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పాటిస్తూ యూనిటీ రన్, ప్రతిజ్ఞ, మార్చిఫాస్టు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉదయం 7గంటలకు ఆర్.కె.బీచ్ కాళీమాత దేవాలయం నుండి యూనిటీ రన్‌ను నిర్వహిస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలల్లోని అధికారులు, సిబ్బంది ఉదయం 11గంటలకు జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞను చేస్తారన్నారు. సాయంత్రం 5గంటలకు జివియంసి దగ్గర్లోని సెంట్రల్ పార్కు వద్ద మార్చుఫాస్టును నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఇదేవిధంగా డివిజినల్ కేంద్రాల్లో కూడా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ ఐక్యతా దినాన్ని పాటించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ వెరిఫికేషన్ సర్టిఫికేట్ తప్పనిసరి

**- నిర్ణీత మాసాల్లో ఖజానా కార్యాలయాల్లో బయోమెట్రిక్ లైఫ్ సర్టిఫికేట్లను పొందాలి**
**- జిల్లా ఖజానా ఉప సంచాలకులు వి.సుధాకర్**

విశాఖపట్నం: ప్రభుత్వ పింఛనుదార్లు అందరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారా లైఫ్ వెరిఫికేషన్ సర్టిఫికేట్లు పొందాల్సి ఉందని జిల్లా ఖజానాశాఖ ఉప సంచాలకులు వి.సుధాకర్ తెలిపారు. ఆధార్ అనుసంధానంతో జారీ చేసే ఈ లైఫ్ వెరిఫికేషన్ సర్టిఫికేట్లు పొందుపర్చితేనే ఇకపై పింఛను సొమ్ము అందుకొనేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు. జిల్లా, ఉప ఖజానా కార్యాలయాల్లో బయోమెట్రిక్ ద్వారా జారీ చేసే ఈ సర్టిఫికేట్లను ప్రభుత్వ పింఛనుదారుల అందరూ పొందాలన్నారు. సర్టిఫికేట్లు జారీ చేసేందుకు సర్వీసుల వారీగా నిర్ణీత మాసాలను కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. 2017 నవంబరు, డిసెంబరు మాసాల్లో సర్వీస్ ఫించనుదార్లు, ఆల్ ఇండియా సర్వీస్ పింఛనుదార్లుకు, 2018 జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ఫ్యామిలీ పింఛనుదార్లుకు, మార్చి మాసంలో ఇతర రాష్ట్ర పింఛనుదార్లు, రాష్ట్ర పొలిటికల్, ఫైనాన్సు అసిస్టెంట్ పింఛనుదార్లుకు, ఏప్రిల్ మాసంలో మిగులు పింఛన్‌దార్లు, అన్ని వర్గాల పింఛనుదార్లుకు లైఫ్ వెరిఫికేషన్ సర్టిఫికేట్లు జారీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పింఛనుదార్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఏయూ బిల్డింగ్ సొసైటీ కార్యాలయం ప్రారంభం

## వర్సిటీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలి - వీసీ జి.నాగేశ్వర రావు




సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వీసీ నాగేశ్వర రావు, రెక్టార్ గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఉమామహేశ్వర రావు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం స్టాఫ్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు సోమవారం ఉదయం ప్రారంభించారు. ఏయూ పరిపాలనా భవనం చేరువలో నూతనంగా అభివృద్ధి చేసిన కార్యాలయ భవనాన్ని వీసీ ప్రారంభించి, కార్యవర్గ సభ్యులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ వర్సిటీ ఉద్యోగులకు గృహ వసతి కల్పించే దిశగా సంస్థ పనిచేయాలన్నారు. తక్కువ ఖర్చుతో ప్రతీ ఉద్యోగికి సొంత ఇంటికి అవసరమైన భూమిని అందించే విధంగా సొసైటీ తన సేవలను అందించాలన్నారు. ఉద్యోగులకు సులభంగా ఇంటి నిర్మాణానికి అవసరమైన భూమిని అందించడానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. వర్సిటీ ఉద్యోగుల సొంతింటి కలను నిజం చేసే విధంగా సంస్థ సేవలు జరగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు, సొసైటీ అద్యక్షుడు ఒమ్మి అనీల్ కుమార్ , ఉపాద్యక్షుడు షేక్ ఖాదర్ బాబా, కార్యదర్శి ఎం.వి.ఎస్.ఎన్ రెడ్డి, కోశాధికారి బి.తాతారావు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు డి.శ్రీని వాసరావు, వి.మురళీ మోహన్, ఎన్.సాయి సత్యనారాయణ, వై.అప్పలరాజు, కె.ధనుంజయరావు పెద్దసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# అయిదుగురు దొంగలు అరెస్టు

## -కేజిన్నర వెండి - 3తులాలు బంగారం -లక్ష రూపాయులు నగదు స్వాధీనం





పెందుర్తిలో క్రైం పోలీసులు పట్టుకున్న అయిదుగురు దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి లక్ష రూపాయులు నగదు

ఎందుర్తి : ఇళ్లలో బీభత్సం సృష్టించి దొంగతనాలకు పాల్పడ్డాం. ఒంటరిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న మహిళల మేడలో నుంచి బంగారం గొలుసులు తెంపుకోపోతున్నా అయిదుగురు దొంగల ముఠను పెందుర్తి క్రైం పోలీసులు వలపన్ని పట్టుకోని వారి నుంచి కేజిన్నార వెండి 13 తులాలు బంగారం, లక్ష రూపాయులు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్బంగా క్రైం ఎ.సి.పి పాల్గునరావు మీడియాతో మాట్లాడుతూ పెందుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్నా మొగలిపురం దరి రాళ్లపల్లి బండయ్య ఇంట్లో ఈ నెల 19 దిన దొంగతనం జరిగింది. భాదీతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పెందుర్తి క్రైం పోలీసులు ధర్యాప్తు చేపట్టారు. ఈ దొంగతనం పాత నేరస్తులైన లావేటి దుర్గారావు, ఈర్ల వినయ్ కుమార్, కొలుసుల శివ, ఈర్ల సుశీల, మరో మైనర్ యువకుడు ఈ దొంగతనం చేసినట్లు గుర్తించి వీరిని పట్టుకుని విచారణ చేయగా విరి నుంచి 13 తులాలు బంగారం, కేజిన్నార వెండి, లక్ష రూపాయులు నగదు స్వాదీనం చేసుకున్నాట్టు ఎ.సి.పి పాల్గుణ రావు వివరించారు. దొంగలను చాక చాక్యంగా పట్టుకున్నా పెందుర్తి క్రైం ఎస్.ఐ జి.డి బాబును, కానిస్టేబుల్సు కిషోర్ కుమార్, పి. గొవింద ఆర్. సంతోష్ కుమార్, బి. శేఖర్ ను ఎ.సి.పి అభినందించారు. ఈ మీడియా సమావేశంలో క్రైం సి.ఐ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టాలి

## -ఏపియుడబ్ల్యూజేఎఫ్



గాజువాక: జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టాలని, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఏపియుడబ్ల్యూజేఎఫ్ డిమాండ్ చేసింది. సోమవారం గాజువాక తహాశీల్దార్ వేణుగోపాల్‌కు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలంటూ గాజువాక యూనిట్ ఎపియుడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రమణ, రాంబాబులు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్న లిస్టులు అనేక సమస్యలను ఏదుర్కోంటున్నారన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే కార్యక్రమాలను జర్నలిస్టులు తీసుకొచ్చే క్రమంలో అనేక ఇబ్బందుల ఏదుర్కోంటున్నారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఎటువంటి కార్యక్రమాలను చేయడం లేదని, ఇది అత్యంత దారుణమని అన్నారు. ముఖ్యంగా ఇల్లులేక చాలా మంది పలు ఇబ్బందులకు లోనవుతున్నారని అన్నారు. జర్నలిస్టులకు మూడు గదుల ఇళ్ళను నిర్మించి ఇస్తామన్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హామీని నెరవేర్చడంలో పూర్తిగా విఫలం మయ్యారని అన్నారు. ఎన్నోఏళ్ళుగా అద్దె ఇంటో ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్నామని, తమకు ఇళ్ళను మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమానికి పథకాలను ప్రవేశ పెట్టి ఆదుకోవాలని, జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. తహాశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చినవారిలో పెద్దాడ విజయ్ కుమార్, సంతోష్ తదితరులున్నారు.

## 2 నుంచి నిరుద్యోగులకు అవగాహన కార్యక్రమం

నర్సీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో నర్సీపట్నం మండలంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలపై నవంబర్ 2 నుంచి 4 వరకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జయమాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నం ఎంపిడిఒ కార్యాలయంలో జరుగు ఈ కార్యక్రమానికి నర్సీపట్నం మండలంలోని ఆసక్తి గల అభ్యర్థులు, 5 నుంచి కనీస అర్హత కలిగి 20 నుంచి 45 వయస్సు గల వారు పేరును నమోదు చేసుకోవాలన్నారు. మరెన్ని వివరాలకు 9908629287, 7036 363272 నెంబరుకు సంప్రదించాలని సూచించారు.

## వరల్డ్ స్ట్రోక్‌డే సందర్భంగా

# స్ట్రోక్‌పై అవగాహన కల్పించిన అపోలో హాస్పిటల్స్




విజయనగరం: ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 29ని వరల్డ్‌స్ట్రోక్‌డేగా జరుపుకుంటారు. రోజురోజుకి స్ట్రోక్ సంఘటనలు పెరిగిపోతూ అనేకమంది ప్రజలు తమ చిన్న వయస్సులోనే దీని బారిన పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రోజు ఎంతో ప్రాముఖ్యతను కలిగివున్నది. ఇదెంతో అత్యవసరమని భావిస్తూ, అత్యంత అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు ప్రపంచస్థాయికి చెందిన మౌలిక సదుపాయాలను కలిగి వున్న అపోలో హాస్పిటల్స్ విశాఖపట్నం, స్ట్రోక్ సంభవించేందుకు గల కారణాలు, నివారణ, స్ట్రోక్‌కు చికిత్స తీసుకున్న తరువాత తీసుకోవలసిన సంరక్షణ చర్యలపై విజయనగరం ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ రీజినల్ సిఇఓ డా.సందీప్ చత్‌రత్ మాట్లాడుతూ అపోలో హాస్పిటల్స్ విశాఖపట్నం న్యూరోసైన్సెస్‌లో ఒక అత్యుత్తమైన కేంద్రం, ఇక్కడ అత్యాధునికమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ హాస్పిటల్ లో డా.మధు సూధన్‌బాబు, డా.రాజేష్ వెంకట్, డా.సత్యవర ప్రసాద్, డా.ఆనంద్ మహాపాత్ర, డా.హర్షవర్ధన్ వంటి ప్రముఖ వైద్యుల బృందాన్ని కలిగి వుందని అన్నారు. వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా స్ట్రోక్ నివేదికను సంబంధించిన ప్రొఫైల్ చెకప్‌ను తగ్గింపు ధరతో కేవలం రూ.3,000లకే అందిస్తున్నది. ఇది దాదాపు 50శాతం డిస్కౌంట్‌తో సమానం. ఎంఆర్ఐ బ్రెయిన్ స్కాన్‌ను రూ.2,500లు, సిటి బ్రయిన్ స్కాన్‌ను రూ.1,000లకు అందిస్తున్నది.

ఈ తగ్గింపు సదుపాయం నవంబర్ నెల మొత్తం అందుబాటులో వుంటుందని డా.సందీప్ చత్‌రత్ అన్నారు. అపోలో హాస్పిటల్స్‌కు మొట్టమొదటి '1066' జిపిఎస్ సదుపాయం కలిగిన ఐసియూ ఆన్ వీల్స్ అంబులెన్స్ సర్వీస్ సదుపాయం ఉంది. స్రోక్‌ను అందుబాటులో ఉంచే మొదటి గోల్డెన్ అవర్స్‌లో సమర్థవంతంగా నిర్వహించవచ్చని డా.సందీప్ చత్‌రత్ తెలిపారు.

# 5న శంకరమఠంలో వేదసభ

విశాఖపట్నం : శ్రీ ముష్టి పురుషోత్తమావధాని వేదశాస్త్ర ట్రస్ట్ 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ద్వారకానగర్ దరి, శంకరమఠంలో నవంబర్ 5వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు లోక కళ్యాణార్థం విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ వేదసభ కార్యక్రమాన్ని నిర్వహించుచున్నామని మీడియా ప్రచార ప్రతినిధి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్ పత్రికా ప్రకటనలో తెలియజేస్తున్నారు. సంస్థ కార్యదర్శి ముష్టి వెంకటేశ్వర ఘనపాఠి సారథ్యంలో వేదశాస్త్ర ట్రస్ట్ ప్రతినిధులు సమక్షంలో వేదసభ జరుగుతుంది. ఈ వేదసభ కార్యక్రమానికి ఆంధ్రరాష్ట్రంలో ప్రముఖ వేదపండితులుగా పేరుగాంచిన డా॥ చిర్రావూరి శ్రీరామ శర్మ, గుళ్ళపల్లి సీతారామచంద్ర ఘనపాఠి, డా॥విశ్వనాథ గోపాల క్రిష్ణ శాస్త్రి, వేదుల సుబ్రమణ్య శాస్త్రి, జి.అక్కుభట్ల శర్మ, శ్రీదువ్వూరి సర్వేశ్వర ఘనపాఠి తదితరులు అతిధులుగా పాల్గొంటున్నారు.

కావున నవంబర్ 5వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించే వేదసభ కార్యక్రమంలో విశాఖవాసులందరు పాల్గొని వేదమాత గాయత్రీదేవి ఆశీస్సులు పొందమని కోరుచున్నాము.

# విద్యకు విలువను జోడించాలి

**- ఇనుస్ట్రుమెంటేషన్ విభాగంలో స్మార్ట్ క్లాస్‌రూమ్ ఏర్పాటు**
**- ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని**




స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ అవధాని

ఆంధ్రాయూనివర్శిటీ :విద్యార్థులకు విలువను జోడించే విధంగా విద్యార్థులు నిలవాలని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఇనుస్ట్రుమెంటేషన్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అభ్యసనం ఆనందదాయక వాతావరణంలో జరగాలన్నారు. విద్యను భారంగా విద్యార్థులు భావించరాదన్నారు. మంచి వాతావరణంలో భోధన జరపాలనే ఉద్దేశంతో అవసరమైన మౌళిక వసతులను కల్పించడం జరుగుతోందన్నారు. విద్యార్థులు బాధ్యతా యుతంగా నడచు కోవాలని సూచించారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఏయూను తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు.

వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ఎస్ ప్రసాద బాబు మాట్లాడుతూ సాంకేతికత అభివృద్ధిని అందిపుచ్చుకోవాలని సూచించారు. అభ్యసనం క్రియాశీలకంగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. వనరులు పరిమితంగా ఉన్నప్పటికీ అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. టెక్విప్ సమన్వయ కర్త ఆచార్య కె.రాంజీ మాట్లాడుతూ ఆన్‌లైన్‌కోర్సులకు అనువుగా స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు తయారు చేస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో 11 తరగతులను అభివృద్ధి చేసామన్నారు. వీటిని సమర్ధవంతంగా వినియోగించుకోవాలన్నారు. విభాగాధిపతి ఆచార్య డి.వి రామకోటి రెడ్డి మాట్లాడుతూ విభాగంలో మరో రెండు తరగతి గదులను స్మార్ట్ క్లాస్‌రూమ్‌లుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. విభాగ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆచార్య కృష్ణరావు, రాజేష్ కుమార్, మల్లికార్జున రావు, విశ్వనాధ కుమార్, విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# బాడీ బిల్డింగ్ విజేతలకు బహుమతుల ప్రదానం




కంచరపాలెం : మిస్టర్ ఆంధ్ర (ఈస్ట్ జోనల్) బాడీ బిల్డింగ్ పోటీలు జరిగిన నేపద్యములో గెలుపొందిన విజేతలకు ఆల్ మైటీ జిమ్ అధినేత వీరరాజు, న్యూట్రిషన్ రాజు ఇరువురు గెలుపొందిన వారికీ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ, జిమ్ ప్రధమ వార్షికోత్సవం సందర్భంగ మిస్టర్ ఆంధ్ర ఈస్ట్ జోనల్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ 2017 పోటీలను 104 ఏరియా లోని జిమ్ ప్రాంగణం లో నిర్వహించమని వెల్లడించారు. బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన బాడీబిల్డర్లు తో పాటు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందినా బాడీ బిల్డర్లు హాజరయ్యారని అన్నారు. జిమ్ ప్రాంగణం లో జరగనున్న పోటీలకు వీక్షించేందుకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన వారికీ ధన్యవాదములు తెలిపారు. పోటీలను తిలకించేందుకు నగర వాసులు పెద్దఎత్తున తరలి వచ్చారు.

కార్యక్రమంలో బాగంగా గెలుపోందిన ఛాంపియన్ గా ఎం.త్రినాధ్ ఉత్తమ కండలరాయుడుగా పి .రాజేష్ కుమార్‌ను, జట్లకు ప్రదానం చేసి ఛాంపియన్ షిప్ కప్ ను ఉత్తమ పెరఫార్మర్స్ గాను జీ .నరేంద్ర,.ఉత్తమ పోజర్ గ కె.ఆదిబాబు భార్గవ్ లకు బహుమతులు అందచేశారు.

# సింహగిరిశుని దర్శించుకున్న మాజీ కేంద్రమంత్రి పల్లంరాజు



సింహచలం : సింహాద్రిపై కొలువై ఉన్న వరహలక్ష్మీనృసింహ స్వామి వారిని ఈస్టన్ నావల్ చీఫ్ కమాండింగ్ ఇన్ చీఫ్ అడ్మిరల్ హెచ్ సి ఎస్ బిషిత్ దంపతులు , కేంద్ర మాజీమంత్రి పల్లంరాజు తదితరులు దర్శించుకున్నారు. తొలుత వీరికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఆర్వివిఎస్స్ ప్రసాద్ పూలమాలవేసి ఘనస్వాగతం పలికారు. అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ముందుగా ఆయన కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. తరువాత వేదనదాల నడుమ బేడా చుట్టూ ప్రదక్షణ చేసి స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. తరువాత సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శన అనంతరం మాజీ మంత్రి పల్లంరాజు విలేఖరులతో మాట్లాడుతూ జీఎస్టీ వలన సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు అన్నారు. సరైన అవగాహన లేని కారణంగా కొన్ని వర్గాలకు చెందిన సామాన్య ప్రజానీకంపై పెనుభారం పడుతూ ఉందన్నారు. చిన్న, మధ్యతరహా సంస్థలకు, వ్యాపారస్థులకు దీనిని నిర్వహించడం వ్యయ ప్రయాసాలతో కూడుకున్న దౌతుందన్నారు. దీని అమలుతో రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులపై నియంత్రణ కోల్పోయాయి అన్నారు. సామాన్య ప్రజానికాన్ని విస్మరించి చేపట్టే అభివృద్ధి అభివృద్ధి కాదన్నారు.

# విజయభాను సంపాదకీయం

## డ్రగ్స్ ముసుగులో యువత

అమెరికాలోనే కాదు వర్ధమాన సమాజాలలో కూడా మాదకద్రవ్యాల వాడకం ఇప్పటికే పెద్ద సమస్యగా ముందుకు వచ్చింది. ఈ జాడ్యం పెచ్చుమీరక ముందే మరింత అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. మన దేశంలో మాదక ద్రవ్యాల వాడకం ఎంతగా పెరిగిపోయిందో గతేడాది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిన వివరాలను బట్టి తెలుస్తున్నది. మాదక ద్రవ్యాల వాడకం మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో విపరీత స్థాయికి చేరుకున్నది. మాదక ద్రవ్యాలు లేదా మద్యపానం వల్ల రోజుకు పది మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. ముసుగులో యువత జీవితాలను, ప్రాణాలను బలిగొంటున్న మాదకద్రవ్యాల (ఓపియాడ్స్) మహమ్మారిని రూపుమాపడానికి అమెరికా ఎట్టకేలకు ఒక ముందడుగు వేసింది. అమెరి కా అధ్యక్షుడు ట్రంప్ గురువారం ఈ ఓపియాడ్ మహమ్మారిని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు తమ శక్తియుక్తులను ఉపయోగించి ఈ మహమ్మారిని రూపుమాపాలని ఆయన ఆదేశించారు. ఓపియాడ్ సంక్షోభాన్ని వివరిస్తూ- ఇవి మోతాదు మించడం వల్ల గత ఏడాది 64 వేల మంది మరణించారని, సగటున రోజుకు 175 మంది, గంటకు ఏడుగురు ప్రాణాలు కోల్పోతున్నారని వెల్లడించారు. మన సమాజాలను ఈ మహమ్మారి నుంచి విముక్తం చేయాలని, మన తరంతోనే ఇది అంతమైపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఓపియాడ్స్ వాడకాన్ని అరికట్టడంపై ట్రంప్‌కు ఉన్న చిత్తశుద్ధి ఎంత అనే విమర్శలు కూడా వెంటనే వచ్చాయి. ఈ మహమ్మారిని అరికడుతామని ప్రకటించారే తప్ప, ఇందుకు నిధులు కేటాయించలేదని విమర్శకులు అంటున్నారు. సరిహద్దు ఆవల నుంచి ఈ మాదక ద్రవ్యాలు అమెరికా వీధుల్లోకి ప్రవహిస్తున్నందు వల్ల మెక్సికో సరిహద్దు దగ్గర గోడ కడుతాన ని కూడా ట్రంప్ ఇదే సందర్భంగా అన్నారు. చైనా నుంచి దిగుమతి అవుతున్న ఒక రకమైన మాదక ద్రవ్య ఔషధాన్ని కూడా నిషేధించవచ్చు. ట్రంప్ అంతరంగంలో ఏమి ఉన్నప్పటికీ ఈ మహమ్మారిని అరికట్టాలని ప్రభుత్వ సంస్థలను ఆదేశించడం హర్షణీయమే. అమెరికా సమాజాన్ని పీడిస్తున్న ఈ సమస్యను గుర్తించి ఆదేశాలు జారీ చేయడం నిష్ప్రయోజనం మాత్రం కాదు. అమెరికా సమాజం ఉద్యమ స్థాయిలో మాదక ద్రవ్యాలపై పోరాటం సాగించడానికి ఇది ఆరంభం కావాలె. ఓపియాడ్ సంక్షోభం అమెరికా సమాజాన్ని ముంచెత్తిన తీరు వర్ధమాన దేశాల ప్రజలు కూడా గమనించదగినది. కొన్ని రకాల మాదక ద్రవ్యాలను వైద్యులు ఔషధాలుగా రోగులకు సూచిస్తున్నారు. వీటిని నొప్పి నివారణ ఔషధాలుగా వాడటం మొదలైంది. రోగులు ఔషధంగా సేవించి, ఆ తరువాత దానికి బానిసల వుతున్నారు. క్రమం గా వైద్యుల సూచన లేకుండానే వీటిని వాడుతున్నా రు. రోగులు కాకపోయినప్పటికీ, అక్రమంగా అనేక మంది వీటిని వాడుతూ వ్యసనపరులవుతున్నారు. ఓపియాడ్ వాడకం పెరుగడం వెనుక పకడ్బందీగా సాగిన వ్యాపార పన్నాగం ఉన్నది. 1996-2001 మధ్యకాలంలో ఒక ప్రముఖ ఔషధ కంపెనీ వైద్యులకు నలభైకి పైగా సదస్సులను ఏర్పాటు చేసింది. సుందర ప్రదేశాలలో ఏర్పాటుచేసిన ఈ సదస్సుల లో కొత్త ఔషధం అంటూ ఆక్సికాంటిన్ అనే మాద కద్రవ్యాన్ని ప్రవేశ పెడుతున్నట్టు చెప్పింది. వారికి అనేక విధాల కానుకలతో ప్రలోభ పెట్టింది. ఆ తరువాత వైద్యులు ఈ కొత్త ఔషధాన్ని రోగులకు సూచించడం ప్రతి ఏటా భారీగా పెరిగింది. ఈ ఔష ధ సంస్థ వ్యాపారం విజయవంతం అయ్యే కొద్దీ అమెరికా సమాజం విషాదంలో కూరుకుపోయిం ది. ఔషధాల రూపంలో వచ్చిన పడిన ఈ మాదక ద్రవ్యాలు చట్టవిరుద్ధమైనవి కాకపోవడంతో అరికట్టడం కష్టమైపోయింది. మొదట క్యాన్సర్ రోగుల కు బాధా నివారిణిగా మొదలు పెట్టి ఇప్పుడు దగ్గు మొదలుకొని అనేక రోగాలకు వీటిని వైద్యు లు సూచిస్తున్నారు. ఈ ఔషధాలు తుపాకుల కన్నా ఎక్కువ ప్రమాదంగా తయారయ్యాయి అనే వాదన కూడా ఉన్నది. అమెరికాలోనే కాదు వర్ధమాన సమాజాలలో కూడా మాదక ద్రవ్యాల వాడకం ఇప్పటికే పెద్ద సమస్యగా ముందుకు వచ్చింది. ఈ జాడ్యం పెచ్చుమీరక ముందే మరింత అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం. మన దేశంలో మాదక ద్రవ్యాల వాడకం ఎంతగా పెరిగిపోయిందో గతేడాది కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిన వివరాలను బట్టి తెలుస్తున్నది. మాదక ద్రవ్యాల వాడకం మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో విపరీత స్థాయికి చేరుకున్నది. మాదక ద్రవ్యాలు లేదా మద్యపానం వల్ల రోజుకు పది మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇక పంజాబ్ సమస్య ప్రత్యేకంగా చెప్పుకోవలసిందే.

# భక్తులే నేరుగా పరమేశ్వరునికి పూజలు



సరిపల్లిలో నేరుగా పరమేశ్వరుని దర్శించుకుంటన్నా భక్తులు

పెందుర్తి : పూజారీ గారు అనుగ్రహం ఉంటేనే తప్పా .... మనం దేవుని అనుగ్రహం పొందడం కష్టమనే విషయం మనకు ఏప్పుడో తెలుసు. కానీ 200 సంవత్సరాలు క్రితం ఆ గ్రామంలో పుట్టబడిన శివలయంలో భక్తులే నేరుగా ఆలయంలోకి వేళ్లి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించుకునేలా ఆ గ్రామా పెద్దలు భక్తులకు ఓ సువర్ణ అవకాశం కల్పించారు. ఇంకే ముంది 365 రోజులు ఆ శివాలయంలో భక్తులే పురోహితులు. ఇక నిత్యం ఆ స్వామి వారికి భక్తులే కైంకర్యం, పూజలు చేయడం కనిపించే దృశ్యలు ఆ శివాలయంలో కనిపిస్తాయి. దేశంలో ఏ దేవాలయంలోకి నేరుగా భక్తులను అనుమతించడం మనము చుడం.... మరి విశాఖపట్నం జిల్లా, పెందుర్తి మండలం, సరిపల్లి గ్రామంలో ఉన్నా శివాలయం విశిష్టతను కార్తీకమాసం పర్వ మాసం పురష్కరించుకోని ఈ ఆలయ విశిష్టతను గురించి తెలుసుకుందం రండి. సరిపల్లి గ్రామం విశాఖపట్నం జిల్లాలో ఓక నాడు మారుమూల గ్రామం. ఈ గ్రామ పెద్దలు చేప్పిన దాని ప్రకారం సూమారు 200 సంవత్సరాలు క్రితం ఈ గ్రామంలో చెరువుకు సమీపంలో ఉన్నా పంట పోలాల్లో రైతులు దుక్కు దున్నుతుండగా పరమశివుని విగ్రహం బయటపడింది. దీంతో అక్కడే పరమేశ్వరుని ఆలయం నిర్మాణాం చేయించారు గ్రామా పెద్దలు. ఆ తరువాత ఈ ఆలయం లో నేరుగా భక్తులే స్వామిని ధర్శించుకోని, పూజలు, అభిషేకాలు నిర్వహించు కోవచ్చాని ఓ మంచి అవకాశాన్ని భక్తులకు ఇచ్చారు ఈ గ్రామ పెద్దలు. అప్పటి నుంచి నేటి వరకు ఈ ఆలయానికి వచ్చే భక్తులే నేరుగా స్వామికి పూజలు చేసుకోని మహా ఆనందాన్ని పొందుతున్నారు. ఈ ఆలయం విశిష్టతను తెలుసుకోని జిల్లా నలుములల నుంచి భక్తులు ఈ ఆలయానికి కుటుంబ సమేతంగా చేరుకోని పరమేశ్వరునికి నేరుగా పూజలు చేసుకోని భక్తితో పాటు ఆనందాన్ని పొందుతూ పరితపిస్తుంటారు. ఈ ఆలయానికి పూజరి ఉండారు. జంగం కులానికే చెందిన వంశీకులనే ఈ ఆలయానికి అనువంశీక పూజా రిగా నియమిం చడం జరుగుతుంది. ఈ ఆలయానికి వచ్చిన భక్తులు స్వామికి పూజలు చేసుకొని వచ్చిన ఆనంతరం ఈ పూజారి భక్తులకు తీర్ద ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదిస్తుంటారు. ఇంత విశీష్టగలిగిన సరిపల్లి శివాలాయాన్ని మనం కూడ ఓ సారి ధర్శించుకుని పూనీతలు అవుదాం తరలిరండీ భక్తులారా అంటూన్నారు మన జంగం కులానికి చెందిన అనువంశీకుల పూజారి కోనేరు నర్సింగరావు. కార్తీకమాసం పురుష్కరించుకోని పరమేశ్వరుని ధర్శించుకుంటే భక్తులకు ఏలాంటి శుభాలు జరుగుతాయేన్నా విషయాన్ని నర్సింగరావు వివరించారు. పరమేశ్వరుని నామం ఏక్కడ విన్న ... వినబడిన అ ప్రాంతాంలో ఉన్నా సకాల జీవ రాసులు సుఖ సంతోషాలతో నిత్యం తులతుగుతన్నారు. అలాగే ఆయా కుటుంబ ాలు ఆయూ ఆరోగ్యాలతో అనందం మయంగా జీవిస్తారన్నారు. విధ్యార్దులు పర మేశ్వరుని ధర్శించుకుంటే విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు వేళతారని పూజరి వివరించారు.

## విద్యార్థుల ఉపకార వేతనాలకు జ్ఞానభూమి ద్వారా దరఖాస్తు చేయాలి

ఏఎస్‌డబ్ల్యూఒ సత్యనారాయణ

నర్సీపట్నం : అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి డిజేబుల్ మైనారిటీ విద్యార్థుల మెట్రిక్ అనంతరం ఉపకార వేతనాల మంజూరుకు జ్ఞానభూమి ద్వారా ఆన్ లైన్లో కళాశాల ప్రిన్సిపాల్స్ ఒక పద్ధతి ద్వారా ధరఖాస్తులు చేసి వివిద జిల్లా సంక్షేమ అధికార్లకు పంపించాలని నర్సీపట్నం ఏఎస్‌డబ్ల్యూఒ సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇదివరకు ఆన్‌లైన్‌లో విద్యార్థులే ధరఖాస్తు చేసుకొనేవారు, దీని వలన సెప్టెంబరు, అక్టోబర్ నెలవరకు విద్యార్థులు మీసేవ, ఇంటర్నెట్‌ల చుట్టూ తిరిగి చదువుకి దూరమై ఇబ్బందులు పడేవారన్నారు. ఈ ధరఖాస్తు విదానాన్ని సులభతరం చేసినప్పటికి ఈ విధానంపట్ల అనేక పర్యాయాలు సాంఘిక సంక్షేమ ఉపసంచాలకులు డీ.వి.రమణమూర్తి గారు, ప్రిన్సిపాల్స్‌కి ఉపకారవేతనాల అసిస్టెంట్‌లకు అనేక పర్యాయాలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించేవారన్నారు. సంక్షేమాధికార్లు కూడా కళాశాలలకు స్వయంగా వెళ్లి ఈ ప్రక్రియకు సహాయపడ్డారన్నారు. ఈ ప్రక్రియలో ప్రతి విద్యార్థి తన దరఖాస్తును తానే ఆదార్ అథంటికేషన్ తో ఆమోదించవలసి ఉంటుందన్నారు. చాలా కళాశాలల్లో ఆదార్ అథంటికేషన్ డివైస్ చేసుకోవాలని జూలై నెల నుండి చెబుతున్న సమకూర్చుకోకపోవడం మంచి పద్దథి కాదన్నారు. కళాశాల లాగిన్‌లో ఉండి పోవడంవలన రెన్యువల్ విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రియాంబర్స్‌మెంటు మంజూరు కావన్నారు. తొందరలో జ్ఞానభూమి నందు స్కాలర్‌షిప్ ప్రక్రియ ఆగిపోనుందని అధికార వర్గాలు సూచించారన్నారు. దీనిపై ప్రిన్సిపాల్స్ వెంటనే స్పందింలని సూచించారు. ఈ రెండు రోజులు సంక్షేమాధికార్లతో కళాశాలలు సందర్శించి స్పషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

## విశాఖ జిల్లా వెటరన్ ఎథ్లటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అడ్వకేట్ లక్ష్మికు బంగారు పథకం



గాజువాక: విశాఖ జిల్లా వెటరన్ ఎథ్లటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పెదగంట్యాడ ప్రాంతానికి చెందిన అడ్వకేట్ అండిబోయిన లక్ష్మికు బంగారు పథకం లభించింది. ఆదివారం నగరంలోని పోలీస్ బేరెక్స్‌లో నిర్వహించిన విశాఖ జిల్లా వెటరన్ ఎథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆమెకు బంగారు పథకం లభించింది. 800మీ. పరుగుపందెం, లాంగ్‌జంప్, షాట్ పుట్ పోటీలలో అండిబోయిన లక్ష్మికి పాల్గొని విజేతగా నిలిచారు. ఆమెకు విశాఖ జిల్లా వెటరన్ ఎథ్లెటిక్స్ అషోసియోషన్ అధ్యక్షులు కె.బాబురావు, కార్యదర్శి యం. వరప్రసాద్ చేతులమీదుగా బంగారు పథకాన్ని, ప్రశంసా పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా విజేత న్యాయవాది అండిబోయిన లక్ష్మి మాట్లాడుతూ ఎథ్లెటిక్ పోటీలలో బంగారు పథకాన్ని పొందడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఒత్తిడిని జయించేందుకు ప్రతీ ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలని, తద్వార ఆరోగ్య వంతమైన జీవితాన్ని పొందవచ్చునని అన్నారు. వృత్తి రీత్యా ఎన్నో ఒత్తిడులకు లోనైనా, ప్రతీ దినం యోగ, క్రీడలలో పాల్గొంటానని తెలిపారు.

# సమకవి సమయం

## 'చీకటి పయణం'

ఈ నిరుద్యోగ పర్వములో
ఈ చీకటి ప్రయాణం ఎందాక.. ఎందాక... ఎందాక
చితిమంటలు వెలుగులకు చేరేదాకా!
బ్రతుకుబాట పయణంలో గాడి తప్పిపోతిని
వయస్సు తేనకరిలో
కన్ను-మిన్న కానరాకుంటిని
అందమైన వెన్నిల ఉన్నా! ఈ లోకములోన
ఆ, వెన్నిలను అందుకోలేకపోతిని.
చీకటిని - చవిచూసిని ...॥ఈ॥
ఈ చీకటి ప్రయణంలో
గతుకురాల్లు తగిలి- శారీరక-
మానసిక రోదన అనుభవిస్తిని
గాఢాంధకారము అలుముకుపోయె
బ్రతుకాయె
ఆనాటి ప్రతీ తప్పటడుగు
ఈనాడు శోభని కల్గిస్తున్నది.
విధిని కానరాకపోతిని
ఆ, విధి నన్ను కనుమాయచేసెను
అందమైన - అర్హతలున్నా!
అడుగడునా! నా పాపాలు
శాపాలై-శోకించెను
నానాంది-నరకమైపోయెను ...॥ఈ॥
భవిష్యత్తు - స్వర్గమయంగా
మలుచుకోలేకపోతిని
ఆ, విధి నా పునాదిరాళ్లె పెకిలించెను
రాల్లు కొట్టె మనిషిగ చేసెను
నిరీక్షణతో ఎదురుచూస్తున్నా!
నిరాశతో శూన్యంలోకి
మల్లెలు- వెన్నిలలా ఉండవల్సె జీవితం
అమావాస్య చీకటాయెనే
నాదారి-నడదారి పూలదారి అవ్వల్సె
-ముళ్ల పొదలాయెన్!
నా తోడు- నా నీడ నిరుద్యోగ
పర్వాన్ని చవి చూడకూడదే ...॥ఈ॥

...కవితా రచయిత
ఎల్.సిద్ధు
సెల్ నెం: 7702977293

# పంచాంగం

మాసం : కార్తీక, ఏకాదశి మ. 2.53
పుర్వాభాద్ర రా.తె. 5.19 వ.ఉ. 11.15ల 12.53

మంగళవారం
31 -10-2017

**మేషం** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది. ఖర్చులు అధికమవుతాయి. **వృషభం** : ఆర్థిక, కుటుంబ పరిస్థితులు ఆశాజనకంగా ఉంటాయి. ముఖ్యమైన వ్యవహారాలు మీరే సమీక్షించుకోవడం మంచిది. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి పెరుగుతుంది. వీలైనంత వరకు బయట ఆహారం తీసుకోవడం చేయకండి. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్షగా ఉంటుంది. దూరప్రయాణాలు తప్పవు. **మిథునం** : నిరుద్యోగులకు ఇంటర్వ్యూలలో అప్రమత్తత అవసరం. ప్రతి పని చేతిదాకా వచ్చి వెనక్కిపోవడం వల్ల ఆందోళన పెరుగుతుంది. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. **కర్కాటకం** : రాబడికి మించిన ఖర్చు లుంటాయి. చేతిలో ధనం నిలబడటం కష్టమే. సోదరీ, సోదరులతో ఏకీభావం కుదరగలదు. భాగస్వామిక సమావేశాల్లో కొత్త అంశాలు చర్చకు వస్తాయి. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. **సింహం** : వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారులను ఆకట్టుకుంటారు. మీ శ్రీమతి ఆరోగ్యంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్ రంగాల్లో వారికి చికాకు తప్పదు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. **కన్య** :ఉద్యోగస్తులు పై అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. బ్యాంకింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త పడండి. నూతన పెట్టుబడుల విషయంలో జాగ్రత్త తప్పదు. గృహంలో ఒక శుభకార్యం సానుకూలమవుతుంది. ట్రాన్స్‌పోర్ట్, ట్రావెలింగ్ రంగాల వారికి చికాకులు తప్పవు. **తుల** : స్త్రీలకు ఆభరణాలు, విలాస వస్తువుల పట్ల మక్కువ పెరుగుతుంది. లౌక్యంగా వ్యవహరించి మీ పనులు చక్క బెట్టుకోవాల్సి వుంటుంది. **వృశ్చికం** : ప్రత్యర్థులు మిత్రులుగా మారుతారు. చేస్తున్న ఉద్యోగాలను తొందరపడి వదులుకోవద్దు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. **ధనుస్సు** : గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. స్నేహ పరిచయాలు విస్తరిస్తాయి. **మకరం** : మీ పనులు అన్నీ స్వయంగా చూసుకోవడం వలన చాలా నష్టాలు నివారింపబడుతాయి. ఆర్థిక కార్యకలాపాలకు లోటు లేని జీవనం సాగుతుంది. **కుంభం** : పాత మిత్రుల కలయిక మీకు సంతృప్తినిస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయడం వల్ల సంతృప్తి కానవస్తుంది. రాజకీయాల్లోని వారికి కార్యక్రమాలు వాయిదా పడటం వల్ల ఆందోళన తప్పదు. **మీనం** : వ్యాపారాభివృద్ధికి చేసే కృషిలో సఫలీ కృతులవుతారు. ప్రియతముల కోసం ధనం బాగా వ్యయం చేస్తారు.

# ద్వాదశ రాశులు-ద్వాదశ జ్యోతిర్లింగాలు

| | |
|---|---|
| 1) మేష రాశి :- | ఓం హ్రీం శ్రీం లక్ష్మీనారాయణాయ నమః |
| 2) వృషభరాశి :- | ఓం గోపాలాయ ఉత్తర ధ్వజాయనమః |
| 3) మిథున రాశి :- | ఓం క్లీం కృష్ణాయ నమః |
| 4) కర్కాటక రాశి :- | ఓం క్లీం హిరణ్యగర్భాయ అవ్యక్త రూపిణే నమః |
| 5) సింహరాశి :- | ఓం క్లీం బ్రహ్మణే జగదాధారాయ నమః |
| 6) కన్యారాశి :- | ఓం నమో హ్రీం పీతాంబరాయ నమః |
| 7) తులారాశి :- | ఓం తత్వ నిరంజనాయ తారకారామాయ నమః |
| 8) వృశ్చికరాశి :- | ఓం నారాయణాయ నరసింహాయ నమః |
| 9) ధనూరాశి :- | ఓం శ్రీం దేవకృష్ణాయ ఊర్ధ్వదంతాయ నమః |
| 10) మకరరాశి :- | ఓం శ్రీ వత్సలాయ నమః |
| 11) కుంభరాశి :- | ఓం శ్రీం ఉపేంద్రాయ అచ్యుతాయ నమః |
| 12) మీనరాశి :- | ఓం క్లీం ఉధృతాయ ఉద్ధారిణే నమః |

రాశుల ననుసరించి పై మహామంత్రాల్ని జపిస్తే మానవుడు చాలా భాగం మాయ నుండి బయట పడతాడు. సృష్టి స్థితి లయలకు మాయ మూలస్థానం. దీనికి లోబడే జగత్తు కాలభ్రమణమవుతోంది . మయుడు మాయకే సూత్రధారి. అదే విష్ణుమాయ. త్రిమూర్తులు కూడా మాయ బద్ధులే. మానవుడు జాగ్రత్తగా ఉంటూ, ధార్మిక నియమాలు పాటిస్తూ ఉంటే, సర్వశుభాలు సమకూరుటయేగాక, మరొక జన్మలేని పరమపదాన్ని చేరతాడు. లోకకళ్యాణం కోసం మానవుడు ఏ కార్యం ఆచరిస్తాడో అదే సత్యం. అదే ధర్మం. అదే సత్య ధర్మం.

**మేషరాశి: రామేశ్వరం :**

**శ్లోకం:-** సుతామ్ర పర్ణీ జలరాశి యోగే, నిబధ్య సేతుం విశిఖైర సంఖ్యై
శ్రీరామ చంద్రేన సమర్పితం తం, రామేశ్వరాఖ్యం నియతం నమామి.

ఈ రాశి కుజునికి స్వగృహం, చర రాశి వారికి పదకండవ ఇంటి అధిపతి అయిన శని బాధకుడు. గ్రహ పీడా నివారణార్థం రామేశ్వర తీర్థ యాత్ర,, పైన చెప్పిన శ్లోకం రోజు చదువుకొనుట చేయవలెను, శ్రీరామ చంద్రుడు శని బాధ నివారణార్థం ఈ లింగము ప్రతిష్టించెనని చెప్పబడినది. కుజునకు కందుల దానము, ఎర్ర వస్త్ర దానములు కుడా చేసిన మంచి ఫలితములు వచ్చును.

**వృషభ రాశి:** సోమనాధ జ్యోతిర్లింగము

**శ్లోకం:-** సౌ రాష్ట్ర దేశే విదేశే తిరమ్యే జ్యోతిర్మయం చంద్ర కళావ సంతం,భక్తి ప్రాధానాయ క్రుపావతీర్ణం తం సోమనాధం శరణం ప్రపద్యే.

ఈ రాశి శుక్రునికి స్వగృహం, చంద్రునికి ఉచ్ఛ రాశి. సోమనాధ జ్యోతిర్లింగం శ్రీ క్రిష్ణుడుచే స్తాపించ బడింది. ఈ రాశికి శని నవామాదిపత్య బాధకుడు అయినందున శని దోషాలకు సోమనాధ దేవాలయ దర్శనం, పై శ్లోక ధ్యానము చేసిన సుభ ప్రదము.

జన్మ నక్షత్రమందు రుద్రాభిషేకం చేయించుట వలన మంచి ఫలితములు పొందగలరు. బొబ్బర్ల దానము, బియ్యము దానము చేసిన మంచిది.

**మిథున రాశి:** నాగేశ్వర జ్యోతిర్లింగం:

**శ్లోకం:-** యామ్యే సదంగే నగరే తిరమ్యే విభ్శితాంగం వివిధైశ్చ భొగై ,
సద్భక్తి ముక్తి ప్రదమేకం, శ్రీ నగనాధం శరణం ప్రపద్యే.

ఈ రాశి బుధునికి స్వగృహము. దోషాలకు నాగేశ్వర పుణ్య క్షేత్ర దర్శన, ప్రతి రోజు పై శ్లోకమును చదువుట, ఈ రాశి శని సంచరించు కాలమునందు జన్మ నక్షత్ర రోజున కైలాస యంత్ర ప్రస్తార మహా లింగార్చన జరిపించిన విశేషమైన ఫలితములు కలుగును.

**కర్కాటకం:** ఓంకార జ్యోతిర్లింగం:

**శ్లోకం:-** కావేరికా నర్మదాయో పవిత్రే , సమాగమే సజ్జన తారణాయ,
సదైవమాన్ధాత్రు పురే వసంతం, ఓం కారమీశం శివమే మీడే

ఈ రాశి చంద్రునకు స్వగృహం.

ఓంకార జ్యోతిర్లింగ దర్శనం, రోజు పై శ్లోకం చదువుట, జన్మ నక్షత్రం రోజున ఓంకార బీజాక్షరం ఉచ్ఛరిస్తూ ఉండటం మంచి నివారణ ఉపాయములు.**సింహరాశి** : శ్రీ ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం

**శ్లోకం:-** ఇలాపురే రమ్య విశాల కేస్మిన్ సముల్ల సంతం చ జగద్వ రేణ్యం,
వందే మహా దారాతర స్వభావం, ఘుశ్నేశ్వరాఖ్యం శరణం ప్రపద్యే.

సింహరాశి సూర్యునకు స్వగృహం. ఘుష్నేస్వర జ్యోతిర్లింగ దర్శనం, పై శ్లోకమును రోజు చదువుట, జన్మ నక్షత్రం నాడు ఏక దశ రుద్రాభిషేకం ద్వారా దోషాలనుండి విముక్తి పొందవచ్చును.

**కన్యా రాశి:** శ్రీ శైల జ్యోతిర్లింగం

**శ్లోకం:-** శ్రీ శైల శ్రుంగే విభుధాతి సంగే తులాద్రి తుంగే పి ముదావసంతం,
తమర్జునం మల్లిక పూర్వమేకం, నమామి సంసార సముద్ర సేతుం.

ఈ రాశికి అధిపతి బుధుడు. బాధల నుండి ఉపశమనం పొందుటకు శ్రీ శైల మల్లిఖార్జున దర్శనం, భ్రమరాంబకి కుంకుమ అర్చన, జన్మ నక్షత్రం రోజున చండి హోమం చేసిన ఉపశమనం పొందగలరు. రోజు పైన చెప్పిన శ్లోకం చదువుట, జన్మ నక్షత్రం రోజున ఆవుకి ఆకు కూరలు, పచ్చ పెసలు తినిపించుట మంచిది.

**తులారాశి:** మహాకాళేశ్వరం

**శ్లోకం:-** అవన్తికాయాం విహితావరం, ముక్తి ప్రధానాయ చ సజ్జనానాం
అకాల మృఎత్యో : పరిరక్ష ణా ర్థం వందే మహాకాల మహాసురేశం

ఈ రాశికి శుక్రుడు అధిపతి, మహాకాళేశ్వర దర్శనము ద్వారా, , శుక్రవారము సూర్యోదయ సమయములో బొబ్బర్లు దానం చేయుట ద్వారా దోషములు, బాధలనుండి విముక్తి పొందవచ్చును.

**వృశ్చిక రాశి:** వైద్యనాదేశ్వరుడు

**శ్లోకం:-** పూర్వోత్తరె ప్రజ్వాలికానిధానే , సాదావసంతం గిరిజాసమేతం ,
నురాసురారాదిత పాదపద్మం, శ్రీ వైద్య నాదం తమహం నమామి.

--సశేషం--

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# మున్సిపల్ ఛైర్మన్ కారులో వాయిస్ రికార్డింగ్

**- ఎవరు చేయిస్తున్నారో తెలియక తికమక**
**- మంత్రి ఇంటి వద్దే యిలా ఐతే ఎలా అంటున్న జనం**



నర్సీపట్నం : రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడి తుమ్మడు నర్సీపట్నం మున్సిపల్ వైస్ ఛైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు కారులో వాయిస్ రికార్డింగ్ పరికరం భయట పడటంతో పట్టణంలో ఫాలోవర్స్‌లోనూ ఆందోళన అలముకుంది. సన్యాసిపాత్రుడి భార్య చింతకాయల అనితకు కేటాయించిన ఈ వాహనంలో నాలుగు నెలల నుంచి వాయిస్ రికార్డింగ్ పరికరం అమర్చిన సంగతి అర్థమైంది. విషయాన్ని పోలీసులకు చేరవేశారు. రికార్డింగ్ పరికరంలోని మాటల సంభాషణ ఆధారంగా పరికరాన్ని పలుమార్లు పలు ప్రదేశాలలో వినియోగించినట్లు తెలిసింది. రాష్ట్ర మంత్రి ఇంటి వద్ద భారీ బందోబస్తు భద్రత, పోలీసుల హడావిడి అధికంగా వుంటాయి. సాధారణ మనిషిని లోపలకు పంపాలంటే ప్రాణ హింసకు గురిచేసే పోలీసులు ఏం సమాధానం చెబుతారో వేచిచూడాలి. ఇదే విషయమై సన్యాసిపాత్రుడి దంపతులను వివరణ కోరగా మాకు శత్రులెవరూ లేరన్నారు. మాకు చాలా దగ్గరగా వున్న వారెవరూ ఇటువంటి పని చేసే అవకాశం లేదన్నారు. విషయం త్వరలోనే విలేకర్ల సమావేశంలో తెలియ జేస్తామన్నారు.

## నవ్యాంధ్ర ఫిల్మ్‌ఛాంబర్ పాలక వర్గం ఏకగ్రీవం



వేపాడ: నవ్యాంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షునిగా రెండవసారి ఎస్.వి.ఎన్.రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయిన నేపధ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధే ధ్యేయంగా ఏర్పడిన 'నవ్యాంధ్రప్రదేశ్' ఫిల్మ్ ఛాంబర్ తొలి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం గుంటూరు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిల్మ్‌ఛాంబర్ పాలక వర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యుక్షునిగా ఎస్.వి.ఎన్ రావు రెండవసారి ఎన్నుకున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలో సినీ పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రయోగాత్మక చిత్రాల దర్శకుడు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు గ్రహిత డా॥ పి.సి.ఆదిత్యకు పాలక వర్గంలో సభ్యునిగా స్థానం కల్పిస్తూ ఎస్.వి.ఎన్ రావు ప్రకటించి, ఆదిత్యను పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆదిత్య మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ ఫిల్మ్‌ఛాంబర్ ఆద్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో సినీ పరిశ్రమ అభివృద్ధికి స్థానిక కళాకారుల అవకాశాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఎస్‌విఎన్‌రావు గారి అధ్యక్షతన త్వరలో, నవ్యాంధ్రప్రదేశ్ ఫిల్మ్‌ఛాంబర్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర కళాకారుల, సాంకేతిక నిపుణుల సమావేశాన్ని విజయనగరంలో నిర్వహించనున్నారు. ఈలోగా నవ్యాంధ్రప్రదేశ్ ఫిల్మ్‌ఛాంబర్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

## సంక్షేమ పథకాలు తెలుగు తమ్ములకే

**అరుకు సమన్వయకర్త చెట్టి ఫాల్గుణ**



అనంతగిరి: సంక్షేమ పథకాలు తెలుగు తమ్ములకేనని, అరుకు సమన్వయకర్త చెట్టి ఫాల్గుణ అన్నారు. సోమవారం ఆయన మండలంలో అనంతగిరి పంచాయితీకి చెందిన మొండి జామిగుడ గ్రామంలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల్లో గిరిజనులకు అన్యాయం జరుగుతుందని, రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో పెట్టినా పథకాలనే టీడీపీ ప్రభుత్వం పేర్లు మార్చి పెడుతుందని అన్నారు. జామిగుడ గ్రామంలో 40 కుటుంబాల గిరిజనులు జీవిస్తున్నారని, మండల కేంద్రం నుండి 2 కిలోమీటర్లు దూరంలో గ్రామంలోనే ఇన్నీ సమస్యలతో ఉన్నాయని, మారుమూల గ్రామాలపై ప్రభుత్వం ఇంకేమి దృష్టి సారిస్తుందని అన్నారు. గ్రామంలో గృహాలు, రహదారి, డ్రైనేజీలు, సమస్యలతో సతమతం అవుతున్నారని, రాజన్న రాజ్యం కావాలంటే జగనన్నతోనే సాధ్యమని అన్నారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ కుటుంబంలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కమ్మిడి అశోక్, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, డుంబ్రిగుడ మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు, ఎస్.కొండలరావు, కొర్రా గాశీ, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## సింహాద్రినాధుని దర్శించుకున్న ప్రముఖ దర్శకులు బోయపాటి శ్రీను



సింహాచలం : సింహాద్రిపై కొలువై వున్న వరాహలక్ష్మీనరసింహస్వామివారిని సోమవారం ప్రముఖ సినీ దర్శకులు బోయపాటి శ్రీను దర్శించుకున్నారు. వీరికి సహాయ కార్య నిర్వాహణాధికారి ఆర్వివిఎస్ ప్రసాద్ ఘనస్వాగతం పలికారు. మొదట వీరు కప్పస్థంబం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం వేదనాదాల నడుమ బేడా ప్రదక్షణ చేసారు. తమగోత్ర నామాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు.

దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. సహాయ కార్య నిర్వాహణాధికారి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.మాస్.. ఊర మాస్.. హీరోలను మాంచి మాసీగా చూపడమే కాదు, అవసరమైతే కథ ప్రకారం స్టైలిష్‌గానూ చూపడంలో సరైనోడు అన్పించుకున్న దర్శకుడు బోయపాటిశ్రీను. కొత్త చిత్రం దర్శకుడు బోయపాటి శ్రీను మంచి కథా, కథనాలతో చిత్రాలు తీయడం తో పాటు ఆ చిత్రంలో పాత్రకు తగ్గ నటులను ఎంపిక చేసుకోవడం ద్వారా చిత్రాన్ని మరింతగా ప్రేక్షకులకు దగ్గర చేస్తాడు.

## జండర్ సమానత్వం సాధిద్దాం

**పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచారం**



నర్సీపట్నం : జండర్ సమానత్వం సాధించటం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలో వేములపూడి, ఒఎల్‌పురం, ధర్మసాగరం, బయపురెడ్డిపాలెం గ్రామాల్లో ప్రచారం చేశారు. చైల్డ్ అండ్ రైట్స్ అడ్వొకసి ఫౌండేషన్(క్రాఫ్), ప్రొటక్షన్ చైల్డ్ గ్రూపు ఆంధ్రప్రదేశ్, మహిళా జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రచారంలో పాల్గన్నారు. చిన్నతనం నుండి ఆడమగ పిల్లల్లో తేడాలు సృష్టించడం వలన భవిష్యత్‌లో ఇబ్బందులు తప్పవన్నారు. చదువుకొనే సమయంలో జెండరో సమానత్వంపై వివరించాలని ప్రచారం చేస్తూ ఈ సందర్భంగా క్రాఫ్ నర్సీపట్నం డివిజన్ ప్రతినిధి పికెఎం.హిల్డెన్ మాట్లాడుతూ జెండర్ సమానత్వం కోసం గ్రామాల్లో ప్రచార కార్యక్రమం ఏడాది కాలంగా చేపడుతున్నామన్నారు. విద్యార్థి దశ నుండే జెండర్ సమానత్వం పాటించవలసి ఉందన్నారు. కుటుంబంలోనే ఆడ, మగ పిల్లలను వేర్వేరుగా చూడటం వలన ఆడపిల్లల్లో అభద్రతా భావం పెరుగుతుందన్నారు. ఆడపిల్లల హక్కులు భంగం కలగకుండా చూసినట్లయితే కొంత వరకు జెండర్ సమానత్వం సాధించవచ్చునన్నారు. అన్ని మండలాల్లో ఈ కార్యక్రమం విస్తృతంగా ప్రచారం చేయడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్, ఎంజెడబ్ల్యూఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భరిణికంలో ఇంటింటికి తెలుగుదేశం

**ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ బొండా**



పరవాడ : పరవాడ మండలము భరిణికం గ్రామంలో సోమవారము ఇంటింటికి తెలుగుదేశము కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భరిణికము సర్పంచ్ బొండా తాతారావు హాజరు అయ్యారు. అనంతరము ఇంటిఇంటికివెళ్ళి రాష్ట్రపభుత్వముప్రవేశపెట్టినసంక్షేమ పధకాలు అన్ని ప్రజలకు అందుతున్న యోలేవో అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొండా సన్నిదేముడు, తెలుగుయువత అధ్యక్షులు గోర్లి గోపాలకృష్ణ మరియు అధికసంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాపరిషత్ హైస్కూల్‌కు

## ప్రెషర్ కుక్కర్, స్టవ్ విరాళం



పరవాడ: పరవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ రోజు పరవాడ మండల యువజన విభాగ అధ్యక్షుడైన పెదిశెట్టి శేఖర్, సాయిరామ్ ఎర్తమూవర్స్ అధినేతలైన లాలం సన్యాసిరావు, పూడి అప్పలనాయుడు కలిసి పాఠశాలకు 18 వేల రూపాయలు విలువ చేసే 60 లీటర్ల ప్రెషర్ కుక్కర్ మరియు పెద్ద స్టవ్ ను విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ పైల హరీష్ ,ప్రధానోపాధ్యాయురాలు పి. సురేఖ, సాగి సూర్యనారాయణ రాజు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సభాహక్కుల సంఘం కమిటీ సభ్యుడుగా బూడి

మాడుగుల : అసెంబ్లీ సభా హక్కుల సంఘం కమిటి సభ్యుడుగా మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడును వైసిపి అద్యక్షుడు జగన్ నియమించడం పట్ల మాడుగుల జెడ్‌పిటిసి సభ్యురాలు గొల్లవిల్లి ప్రభావతి హర్షం వ్యక్తం చేసారు. సోమవారం అమె మాట్లాడుతూ మారుమూల ప్రాంతానికి చెందిన మాడుగుల ఎమ్మెల్యేను ఇటువంటి గౌరవమైన పదవికి ఎంపిక చేసినందుకు జగన్‌కు కృతజ్ఞతలు తెలియాజేశారు.

## అన్నదాత వెన్నువిరిసిన ఈదురగాలులు

మెంటాడ: అరుగాలం శ్రమించిన అన్నదాత మొదటి నుంచి అవరోదాలు ఎదుర్కొంటూ వస్తున్నాడు. ఈ ఏడాది ఖరీఫ్ పంట చేతికి వస్తుందని ఎంతగానో ఎదురుచూస్తున్న రైతులుక ఈదురు గాలులు తోడై పొలాల్లోనే పంట నేలకు అనుకుండిపోయింది. దీంతో పాలుపోని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. రైతులకు భరోసా కల్పించాల్సిన వ్యవసాయాధికారులు మచ్చుకైనా కన్పించకపోవడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలోనని తర్జన భర్జనలో పడ్డారు. ఖరీఫ్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితులు వెంటాడినా, ఎన్నో వ్యయప్రయాసల కోర్చి రైతులు వరి ఉబాలు చేశారు. విత్తనాలు కోసం నానా అవస్థలు పడ్డారు. అప్పులు చేసి ఎరువులు, క్రిమి సంహారక మందులు కొనుగోలు చేశారు. ఇన్ని కష్టాలకు ఓర్చి పంటలు పండించారు. ప్రకృతి వైపరిత్యాలతో రైతులు దినదిన గండంగా మారింది. మండలంలో 30 పంచాయితీల్లో వరిపంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. 3441 హెక్టార్లులో వరి సాగు చేసారు. ఈదురగాలులకు 1500 ఎకరాలు పంట నేలపాలైంది. నేలకొరిగిన వరిచేను నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. పంట పాలుపోసుకునే ఉన్నందున ఈ ఏడాది కూడా రైతులు అందించిన మేరకు పంటరాదని, వ్యవసాయంపై పెట్టిన మదుపులకు వడ్డీలు కట్టలేని దుస్థితిలో రైతులు ఉన్నారు. గత ఏడాది పంట పూర్తిగా పోయింది. వర్షాభావ పరిస్థితులు కారణంగా కొన్ని గ్రామాల్లో భూములను రైతులు ఖాళీ గోర్లి భూమిగానే వదిలేసుకున్నారు. పంటలు పోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కోసం నివేదికలు పంపించారు. ఏడాది కావస్తున్న అతీగతీ లేకుండా పోయిందని, పంటలు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించడానికి గ్రామాల్లో సర్వే చేయాలని, ఇన్‌పుట్ సబ్సిడీ గత ఏడాది ఇవ్వాలని మండల రైతులు కోరుతున్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు



నాతవరం : పవిత్ర కార్తీక మాసంలో సోమవారం విశిష్ఠత కావడంతో శివాలయాలను భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు 4 గంటల నుంచే దర్శనం చేసుకునేందుకు దేవాలయాల వద్దకు అధిక సంఖ్యలో మహిళలు వెళ్లారు. చమ్మచింత ఉత్తరవాహినిలో స్నానాలు చేసి నదిలో ఒత్తులు వదిలారు. అనంతరం ఉత్తరవాహినిని ఆనుకొని ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా అభిషేకాలు నిర్వహించారు. అలాగే విబి.అగ్రహారం గ్రామంలో ఉన్న శివాలయంలో కూడా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని బారులు తీశారు. సామూహిక అభిషేకాలు నిర్వహించారు.

## గొట్టాల వంతెన నిర్మించాలని గ్రీవెన్స్‌కు ధరఖాస్తు




డిప్యూటీ కలెక్టర్‌కు దరఖాస్తును ఇస్తున్న దృశ్యం

మాడుగుల : మండలంలోని ఆవురువాడ గిరిజన పంచాయితీ పరిదిలో గల కాగిత-శరభన్నపాలెం, గ్రామాల మద్య హుదూత్ తుఫాన్‌కు కోట్టుకుపోయిన గొట్టాల వంతెనను వెంటనే నిర్మించాలని కోరుతూ సోమవారం విశాఖలో గ్రీవెన్ సెల్‌కు దరఖాస్తు చేయడం జరిగిందని మండల వైసిపి కన్వీనర్ గొల్లవిల్లి సంజీవి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పై రెండూ గ్రామాల మద్య కొండగెడ్డపై ఉన్న గొట్టాల వంతెన నిర్మాణానికి గతంలో ఆందోళన చెయడంతో అధికారులు 5.5 లక్షలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదన చేసి నప్పటికి కార్యరూపం దాల్చలేదన్నారు. దీనిపై స్పందించిన డిప్యూటి కలెక్టర్ గోవిందరాజులు సంబంధిత పంచాయితీరాజ్ ఎస్ఈ కి వంతెన నిర్మాణానికి సంబందించి ప్రతిపాదనలు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.

### భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవారం

యలమంచిలి రూరల్ : కార్తీక సోమవారాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి మండలంలో గల వివిధ శివాలయాలు కార్తీక శోభ సంతరించుకున్నాయి. ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గని సామూహిక పూజలు నిర్వహించారు.

**LOSS OF CERTIFICATE**

**This is to inform that I Ch.S.Y.MEENAKSHI Studyied at Public School, MVP Colony, Vizag in ICSE Syllabous and lost my Passed Certificate and Marks Statement while travelling. Passed Year 2013 vide index No.T/4160/032. If any body founds may please return the same**

**Please Contact Phone No: 9908644175**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute.No.223 /2017**
**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,**
**Waltair Branch,Visakhapatnam ...Disputant**
**AND**
**Sri.M.Eswara Rao &Others ...Opponents**
**OP4: Kapati Demudu, S/o.Veerappa, Hindu, Aged 55 years, R/o.D.No.26-70, Balaji Nagar, S.Kota,Vizianagaram (District).**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs,and the Honourable Court order notice to you through this publication.Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **20-11-2017 at 10.30 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date :20-11-2017**

**Sri.A.VENKATESWARA RAO, &Sri.P.RATNA KUMARI, Advocates, Visakhapatnam.**

**BEFORE THE HONOURABLE EPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute.No.221 /2017**
**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,**
**Vizag Branch,Visakhapatnam ...Disputant**
**AND**
**Smt.M.Suneetha &Others ...Opponents**
**OP1 : Madabathula Suneetha W/o.E.V.Chiranjeeva Rao, Hindu, Aged 41 years, R/o.D.No.13-11-22 Sector-II Near Seethanjali School, Arilova Visakhapatnam. (Proper:D.No.13/32/55, Nehru Veedhi, Bheemunipatnam Visakhapatnam)**
**OP4: Kandipalli Satyavathi, W/o.Nattala Ravi Kumar, Hindu, Aged 41 years, R/o.D.No.34-13-1, Sali Street, Gnanapuram, Visakhapatnam. (Proper: Tamarapalli (Village)Gangubudi (Post) L.Kota (Mandal) Vizianagaram (District).**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs and the Honourable Court order notice to you through this publication.Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **20-11-2017 at 10.30 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date :20-11-2017**

**Sri.A.VENKATESWARA RAO, & Sri.P.RATNA KUMARI, Advocates, Visakhapatnam.**

**BEFORE THE HONOURABLE EPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute.No.220 /2017**
**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,**
**M.V.P.Colony Branch,Visakhapatnam ...Disputant**
**AND**
**Sri.G.Dev Kumar Reddy &Others ...Opponents**
**OP5 : Sarkar Ranjan, S/o.Sudheer Chandra Sarkar, Hindu, Aged 41 years, R/o.D.No.38-8-82/5, Sector-8, Near Skating Park, Muralinagar, Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for yo recovery of Dispute amount with subsequent interest and costs,and the Honourable Court order notice to you through this publication.Hence yo are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **20-11-2017** at **10.30 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 20-11-2017**

**Sri.A.VENKATESWARA RAO, &Sri.P.RATNA KUMARI, Advocates Visakhapatnam.**

**BEFORE THE HONOURABLE EPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute.No.218 /2017**
**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,**
**M.V.P.Colony Branch,Visakhapatnam ...Disputant**
**AND**
**Sri.Ch.Narasimha Rao &Others ...Opponents**
**OP3 : Addala Srinivasa Rao, S/o.Surya Prakasa Rao, Hindu, Aged 51 years, R/o.D.No.50-30-11, Qtr.No.J-4,Seethammadhara, Near Reliance Fresh,Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs,and theHonourable Court order notice to you through this publication.Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **20-11-2017** at 10.30 A.M indefault of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date :20-11-2017**

**Sri.A.VENKATESWARA RAO, &Sri.P.RATNA KUMARI, Advocates Visakhapatnam.**

**BEFORE THE HONOURABLE EPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute.No.171 /2017**
**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,**
**Gopalapatnam Branch,Visakhapatnam ...Disputant**
**AND**
**Smt.P.Pramila &Others ...Opponents**
**OP1 : Poosarla Pramila,W/o.Rajeswara Rao(Late), Hindu, Aged 49 years,R/o D No.6-297,Gowtham Street, Near GVMC Office, Vepagunta, Pendurthy (Mandal),Visakhapatnam (Dist)**
**OP3 :Panchadi Govardhan,S/o.Gangulu, Hindu, Aged 47 years,R/o D No.57,Kapparada Area, Kancharapalem,Visakhapatnam**
**OP4 :Girijana Jaya,D/o Kanna Rao, W/o.Dasu, Hindu, Aged 44 years,R/o.C99/1,S C Colony, Bheemannadora Palem, Kothavalasa (Mandal), Visakhapatnam District-536183.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs,and the Honourable Court order notice to you through this publication Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **20-11-2017 at 10:30 AM** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence

**Adjournment Date :20-11-2017**

**Sri.A.VENKATESWARA RAO, &Sri.P.RATNA KUMARI, Advocates, Visakhapatnam.**

# అవినీతిరహిత సమాజం కోసం కృషి చేయాలి

- భావితరాలకు కరెప్షన్ ఫ్రీ ఇండియాను అందించాలి
- ప్రైవేట్‌రంగంలో అవినీతికి తావుండరాదు
- ప్రజలు చైతన్యవంతులు కావాలి
- విద్యార్థి దశనుంచే దీనిని అందరూ అలవాటు చేసుకోవాలి
- గ్రామసభలు ఏర్పాటు చేసి అవినీతిని పారద్రోలాలి
- ఘనంగా ప్రారంభమైన అవినీతి నిరోధక వారోత్సవాలు





విశాఖపట్నంః ప్రతీ సంవత్సరం చివరి త్రైమాసికంలో నిర్వహిస్తున్న అవినీతి నిరోధక వారోత్సవాలులో భాగంగా నగరంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా సోమవారం ప్రారంభించబడ్డాయి. ఈ వారోత్సవాలు నవంబర్ 4వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు అధికారులు తెలియజేశారు. రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో ఎస్పీ డి. కోటేశ్వరరావు ఈ వారోత్సవాలను ప్రారంభించారు. ముందుగా అధికారులతో పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎస్పీ డి. కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో అవినీతి నిర్మూలన దేశపౌరుడుగా ప్రతీ ఒక్కరూ బాధ్యత వహించిన నాడు అవినీతి నిర్మూలించబడుతుందని అప్పుడే అవినీతి రహిత సమాజం, తద్వారా మంచిదేశం ఏర్పడుతుందని అన్నారు. తమ పని వేగిరంగా జరగాలనే భావనతో కార్యాలయానికి వెళ్లినపుడు ఆఫీసర్లకు లంచం ఎర చూపి పనులు చేయించుకుంటుంటారు. ఒకసారి లంచం రుచిమరిగిన ఉద్యోగులు మరలా మరలా లంచంకోసం పాట్లుపడి అవినీతికి చేతులు జాపడం మొదలు పెడతారు. దీనిని నిరోధించేందుకు కార్యాలయాలలో అటెండర్ స్థాయి నుంచి అధికారి స్థాయి వరకు అందరూ గట్టిగా కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డీఎస్పీ సీఎం నాయుడు మాట్లాడుతూ లంచం తీసుకోవడం ఎంత నేరమో లంచం ఇవ్వజూపడం కూడా అంతే నేరమని అన్నారు. ప్రభుత్వ సహజ సంపదను కాపాడడంతో విజిలెన్స్ శాఖ ముఖ్య భూమికి పోషిస్తోందన్నారు. భావితరాలకు కరెప్షన్ ఫ్రీ ఇండియాను అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క పౌరుడిపై ఉందని అన్నారు. ఈ మహమ్మారి అవినీతిని కూకటి వేళ్లతో పెకలించి భూస్థాపితం చేయడానికి యువత నడుంబిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

జిల్లాలోని రూరల్ ప్రాంతాల్లో గ్రామ గ్రామానికీ వెళ్లి అవినీతి నిర్మూలనపై అవగాహన కలిగిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈ అజయ్, సిఐలు మల్లిఖార్జునరావు, నారీమణి, శ్రీనివాస్, డివైఎస్‌పీ పి. రేవతి, ఎమ్మార్వో సుమబాల, మోహన్, ఏఈఈ సత్యకుమార్, శేషయ్య, రాంప్రసాద్, ఏజీ బైరాగినాయుడు మరియు సిబ్బంది పాల్గొని అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు.

### ఆరిలోవలో..

ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. హిందుస్తాన్ పెట్రోలియంకు చెందిన చీఫ్ మేనేజరు ఎస్.కె. దండపత్ ఈ సందర్భంగా 400 మంది విద్యర్థులచే సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. భారత రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి మరియు చీఫ్ విజిలెన్స్ కమీషనర్ల సందేశాలను చదివి వినిపించారు. దేశానికి వినాశనకారిగా మారిన అవినీతిని అంతమొందించడంలో యువత విస్తృత పాత్ర పోషించాలని ప్రజలలో పారదర్శకత, ప్రామణికత పెంపొందించాలని వక్తలు ఉద్ఘోదించారు. ఇంచార్జ్ సి.వి.ఎన్.దాసు రాబోయే వారం రోజులలో నిర్వహించబోయే కార్యక్రమాలను వివరించి, అందరూ హృదయపూర్వకంగా, ఇష్టంగా పాల్గోవాలని కోరారు. శశిభూషణ రావు, హక్, హెప్సిబ ఇతరులు పాల్గొన్నారు.





### డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌లో..

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో నవంబరు 4 వరకు జరగనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. లంచగొండితనానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు ఈ విజిలెన్స్ వారోత్సవాలు జరగనున్నాయి. విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు వీటిని ప్రతిజ్ఞతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ డిప్యూటీ చైర్మన్ పిఎల్ హరినాధ్, హెచ్‌ఓడిలు మరియు డిప్యూటీ హెచ్‌ఓడిలు మరియు అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదేశాలకు అనుసరించి సోమవారం ఉదయం 11 గంటలకు రీజియన్‌లో అన్ని డిపో కార్యాలయాలలో పనిచేయుచున్న ఆర్టీసి సిబ్బంది 'కరప్షన్'కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞచేశారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ. రామక్రిష్ణ పాల్గొన్నారు. జి సురేష్‌కుమార్ రీజినల్ మేనేజర్ ప్రతిజ్ఞ నిర్వహించారు.

## త్రిబుల్‌బెడ్‌రూమ్ ప్లాట్లు మంజూరు చేయాలి

### ఆర్డీవో కు వినతిపత్రం సమర్పించిన ఎపిడబ్ల్యుజెఎఫ్



అమలాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని జర్నలిస్టులు అందరికీ త్రిబుల్ బెడ్‌రూం ప్లాట్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ అమలాపురం డివిజన్ ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకత్వం ఆధ్వర్యంలో ఆర్డీవో బి.వి.రమణకు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఉదయం వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల సమస్యలు గుర్తెరిగి వారికి ఇంటి సదుపాయం కల్పిస్తామని హామీ ఇవ్వడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ స్వాగతిస్తుందని ఈ వినతిపత్రంలో పేర్కొన్నారు. మండలస్థాయి నుండి రాజధాని స్థాయి వరకూ ఉన్న జర్నలిస్టులు అందరికీ ఈ సదుపాయం అందేలా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం గర్వించదగ్గ విషయమని ఈ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. త్రిబుల్‌బెడ్‌రూం ఇళ్ళు కేటాయించేందుకు నిర్ధిష్టమైన విధానం రూప కల్పన చేయాలని, అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇళ్ళ సదుపాయం కల్పించాలని, ఏజెన్సీలో పనిచేసే గిరిజనేతర జర్నలిస్టులకు ఇతర మండలాల్లో ఈ సదుపాయం కల్పించాలని, ఇప్పటికే సొసైటీలకు కేటాయించిన స్థలాన్ని వెంటనే అప్పగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సమయమంతుల హరి, పెయ్యల వెంకటేశ్వరరావు, శీలం సుబ్రహ్మణ్యం, యు.చిరంజీవి, వి.నాగు,సత్తాల నాగరాజు, కడలి సూరిబాబు, బొమ్మిడి హరి బాబు, గణపవరపు సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 2న సీపీఎం పార్టీ 5వ మండల మహాసభ

అనంతగిరి : సీపీఎం పార్టీ 5వ మండల మహాసభ నవంబర్ 2వ తేదీన గురువారం అనంతగిరి కమ్యూనిటీ హాల్లో జరుగుతోందని సీపీఎం మండల కార్యదర్శి కిల్లో మొసియ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా చేసిన పోరాటాలు సాధించిన విజయాలను ఈ మహాసభల్లో సమీక్షించి మూడు సంవత్సరాలలో ఎం చేయాలో ఈ మహాసభల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని నూతన కమిటీ కార్యవర్గం మండల కార్యదర్శి ఎన్నిక జరుగుతోందని పార్టీ సభ్యులు మండల కమిటీ సభ్యులు తప్పకుండా ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కోరారు

## ఆర్టీసీలో భద్రతపై డ్రైవర్లకు శిక్షణ

విశాఖపట్నం : ఎపీఎస్‌ఆర్‌టిసీలో రాష్ట్రమంతటా అన్ని జిల్లాల్లో 'రక్షణాత్మక డ్రైవింగ్'పై శిక్షణా తరగతలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా సోమవారం మద్దిలపాలెం సిటీ డిపోలో మూడవ విడత శిక్షణా తరగతులకు 150 మంది డ్రైవర్లు హాజరు అయినారు వీరిని ఉద్దేశించి డిప్యూటీ సిఎంఇ (రూరల్), విశాఖ సిహెచ్ అప్పలనారాయణ మాట్లాడుతూ సేఫ్‌డ్రైవింగ్ యొక్క ఆవశ్యకత మరియు మెళుకువలు గురించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణా తరగతులు నవంబర్ 1వ తేదీ వరకు జరుగుతాయి ఇందులో వీరికి ప్రాక్టికల్ ట్రైనింగు కూడా ఇస్తారు.

## డిప్యూటీ తహశీల్దార్ దివాకర్‌కు అభినందనలు

అమలాపురం : రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మూడోసారి అమలాపురం మండల డిప్యూటీ తహశీల్దార్ వాసా శామ్యూల్ దివాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డిటి దివాకర్‌ను మండల తహశీల్దార్ బి.బేబీజ్ఞానాంబ, ఆర్ఐ కేశవదాసు రాంబాబు, లక్కోజు వీరబ్రహ్మం, లక్కోజు సతీష్, లక్కోజు రామకృష్ణ, శేక్ వామన్, శేక్ మామ తదితరులు అభినందనలు తెలియజేసారు.


## సంక్రాంతికి 90 శాతం రుణమాఫీ

### - మంత్రి అయ్యన్నపాత్రుడు



మాకవరపాలెం : రాష్ట్రంలో రైతులందరికీ వచ్చే ఏడాది సంక్రాంతికి 90శాతం రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. మాకవరపాలెం మండలం జి.కోడూరులో పార్టీ నాయకులు బొడ్డేటి వెంకట రమణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయనకు మహిళలు పలు సమస్యలు వివరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి వరకూ 36లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని వివరించారు. నర్సీపట్నం నియోజక వర్గంలో పలు మండలాలకు పోలవరం కాలువ నుంచి సాగునీరు అందించేందుకు పనులు చేపడుతున్నామన్నారు. ప్రతీ ఇంటికి దీపం పథకం కింద గ్యాసు కనెక్షన్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మాకవరపాలెం మండలంలో 11కోట్లతో చెరువుల అభివృద్ధి చేసినట్లు వివరించారు. మంత్రి పర్యటనతో గ్రామం అంతటా పసుపు మయంగా మారింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రుత్తల శేషుకుమార్, వైస్ ఎంపీపీ వబ్బలరెడ్డి వెంకటరమణ(గోవింద), మహిళా అధ్యక్షురాలు రుత్తల రమణమ్మ, నర్సీపట్నం ఎంపీపీ సుకల రమణమ్మ, మంత్రి తనయుడు రాజేష్, పీఏసీయస్ అధ్యక్షులు అల్లు రామునాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, పార్టీ నాయకులు సత్తిబాబు, గంగబాబు తదితరులు పాల్గొన్నారు.


## జర్నలిస్టులకు త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకై విజ్ఞప్తి



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూల్ జిల్లా నంద్యాల శాసనసభ ఉప ఎన్నిక సందర్భంగా జర్నలిస్టులకు త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణం అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగరశాఖ సోమవారం జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సృజనకు సోమవారం వినతిపత్రాన్ని సమర్పించింది. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ సంయుక్త కార్యదర్శులు ఎం.ఎస్.ఆర్.ప్రసాద్, ఎన్.రామకృష్ణ, బొప్పన రమేష్‌లు ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ రాయితీ ధరపై త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. చాలీ చాలని జీతాలతో జీవనం సాగిస్తున్న రిపోర్టర్లు, సబ్ ఎడిటర్లు, కెమెరా మెన్లు, వీడియో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిత్యం మానసిక ఒత్తిడికి లోనవుతూ వృత్తినే ఆధారంగా చేసుకొని పనిచేస్తున్న జర్నలిస్టుల స్థితిగతులను ప్రభుత్వం అర్థం చేసుకొని ఆదుకోవాలన్నారు. త్రిబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి వెనువెంటనే శ్రీకారం చుట్టాలని కోరారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇవ్వడం ముదావహమన్నారు. త్రిబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు పింఛన్ సదుపాయం కూడా కల్పించాలని కోరారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ సృజన స్పందిస్తూ జర్నలిస్టులకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఏపీడబ్ల్యూజేఎఫ్ సమర్పించిన వినతిపత్రాన్ని ప్రభుత్వానికి పంపనున్నట్లు ఆమె తెలియజేశారు.

## ఆటవిడుపుగా కౌన్సిల్ సమావేశం

### - నోరుమెదపని మహిళా కౌన్సిల్ సభ్యులు - అలంకార ప్రాయంగా కూర్చుంటున్న ఛైర్మన్



పిఠాపురం : ప్రజాస్వామ్య వ్యవస్థ పిఠాపురంలో అపహాస్యముగా ఉంటుందనేది సోమవారం నిర్వహించిన మున్సిల్ కౌన్సిల్ సమావేశంలో నిరూపణయింది. కౌన్సిల్ సభ్యులు పురుషులు సమావేశంలో తంతుగా ప్రశ్నలు అడగడం ప్రక్క సభ్యులతో వెటకారాలు ఆడటం, నవ్వడం చూస్తుంటే సమావేశానికి ఆటవిడుపుగా హాజరవుతున్నట్లు కనిపిస్తోంది. మహిళా కౌన్సిల్ సభ్యులు తమ వార్డుల్లో ఏ సమస్యలు లేవన్నట్లు మాట్లాడకుండా మౌనం వహిస్తుండడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒక ప్రక్క మహిళా మేధావులు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కావాలని పోరాడుతుంటే, ఉన్న రిజర్వేషన్‌లో పదవులు అనుభవిస్తున్న మహిళా నాయకురాళ్లు నిమ్మకున్నట్లు మాట్లాడకపోతుండడం గమనార్హం. అదే విధంగా పిఠాపురం మున్సిపల్ ఛైర్మన్‌గా ప్రతిష్టాత్మకంగా పదవి చేపట్టిన సీనియర్ కౌన్సిలర్ కూడా కుర్చీలో అలంకార ప్రాయంగా కూర్చోవడం చూపరులకు ఆశ్చర్యం కలిగిస్తోంది. సమావేశంలో కూర్చున్న కౌన్సిల్ సభ్యులకుగాని, అధికారులకుగాని, పాత్రికేయులకుగాని సిబ్బంది ఏవిధంగా అందుబాటులో ఉండకుండా పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రభుత్వం ఎన్నికలకు ఎంతో ఖర్చు చేసి ప్రజా సమస్యలను తీర్చడానికి ప్రజా ప్రతినిధులను ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకుంటే ఆ మాట మరచి సమావేశంలో వెటకారాలు, వ్యంగ్యంగా కేకలు, అరుపులు వేస్తుండడం చూస్తుంటే పదవి అలంకరించిన తర్వాత ప్రజల మాట, బాధ్యత మరచి పోయారనడంలో అతిశయోక్తిలేనే లేదు. ఇకనైనా ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవకుండా బాధ్యత గుర్తెరిగి అభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి పాటుపడాలని ప్రజలు కౌన్సిల్ సభ్యులను కోరుతున్నారు.

# చిత్రభాను

## నేను పవన్ చెల్లెల్ని కాదు



కెరీర్ స్టార్ట్ అయ్యింది మాతృభాష మలయాళం లో అయినా టాలీవుడ్ లోకి మల్లూ వలసల్లో భాగంగా వచ్చి ఇక్కడ క్రేజీ హీరోయిన్ గా మారాలనుకుటోంది అనూ ఇమ్మాన్యుయేల్, దానికి తగ్గట్టుగా టాలీవుడ్ కూడా బాగానే ఆదరిస్తోందీ కేరళ కుట్టిని. నానీ హీరోగా చేసిన మజ్ను సినిమాతో తెల్గు ప్రేక్షకులకు పరిచయం అయిన ఈ అమ్మాయి. త్వరగానే పేఅర్ స్టార్ లాంటి అగ్రహీరో సినిమాలో కూడా బుక్ అయ్యింది. టాలీవుడ్ స్టార్ దైరెక్తర్ అయిన త్రివిక్రమ్, పవన్ కళ్యాణ్ ల కాంబో అంటేనే ఒక స్పెషల్ క్రేజ్ ఉంటుందన్న విషం తెలిసిందే. అలాంతి ప్రాజెక్ట్ లో అవకాసం దక్కటం అంటే మామూలు విషయం కాదు అంటూ మురిసి పోతోంది... పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోతో కలిసి పని చేయటం అనగానే కాస్త భయపడిందట, అంతే కాదు మొదటిరోజు బాగా ప్రిపేరై వెళ్లానని... కానీ ఆయన్ను చూడగానే అన్నీ మర్చిపోయానని పవన్ తో తన తొలిరోజు షూటింగ్ అనుభవాన్ని గుర్తు చేసుకుని చెప్పింది. ఇప్పుడిప్పుడే తానూ ఒక స్టార్ హీరోయిన్ హొదాలోకి అడుగు పెడుతున్నానన్న భావన కూడా లోపల్లోపల ఉన్నట్టుంది. చాలా ఆనందంగా మాట్లాడేసింది. ముందు ఈ సినిమా యూనిట్ నుంచి ఫోన్ వచ్చి పవన్ కళ్యాణ్ సినిమాలో నటించాలని అడిగినప్పుడు ఆల్రెడీ కీర్తీ సురేష్ హీరోయిన్ కాబట్టి తనది చెల్లెలి పాత్ర అయి ఉంటుందని అనుకుందట. ముందు తటపటాయించినా తర్వాత హీరోయిన్ పాత్ర కావడంతో ఎగిరి గంతేసి ఒప్పుకుందట. నిజానికి ఈ సినిమాలో మొదట నివేథా థామస్ ని పవన్ చెల్లెలి కోసం సంప్రదించారనీ, అయితే హీరోయిన్ గా చేస్తున్న సమయం లో పవన్ కళ్యాణ్ లాంటి హీరోకి చెల్లెలుగా కనిపించటం అంటే ఇక కెరీర్ సంగతి టాలీవుడ్ లో ఆఖరైనట్టే అని ఆలొచించుకొని ఆ పాత్రకి నివేథా నో చెప్పిందనీ ఒక టాక్ ఉంది. మరి ఇప్పుడు ఆ "చెల్లెలు" ఎవరో ఇంకా తెలియలేదు..

## విక్రమ్ కూతురు ప్రేమ వివాహం..



తమిళ సూపర్‌స్టార్, చియాన్ విక్రమ్ కూతురు అక్షిత వివాహం సోమవారం ఉదయం చెన్నైలో పెద్దల సమక్షంలో జరిగింది. కెవిన్‌కేర్ గ్రూప్ అధినేత సీకే రంగనాథన్ కుమారుడు రంజిత్‌తో అక్షిత వివాహం జరిగింది. విక్రమ్ అల్లుడు మను రంజిత్ డీఎంకే అధినేత ఎంకే కరుణానిధికి ముని మనువడు కావడం విశేషం. వీరి వివాహం కరుణానిధి నివాసంలో నిరాడంబరంగా జరగడం గమనార్హం. గత కొద్దికాలంగా ప్రేమించుకొంటున్న అక్షిత, రంజిత్ .. డీఎంకే అధినేత కరుణానిధి ఎదుట ఒక్కటయ్యారు. చెన్నైలోని గోపాలపురంలోని కరుణానిధి నివాసంలో ఈ వేడుక జరిగింది. కరుణానిధి ఎదుట అక్షిత మెడలో రంజిత్ మూడు ముడులు వేశాడు. ఈ వివాహం నేపథ్యంలో తమిళ సినీ, రాజకీయ, పారిశ్రామిక ప్రముఖులు ఇరు కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. తాజా వార్తల ప్రకారం.. అక్షిత, రంజిత్ వివాహ రిసెప్షన్ మంగళవారం చెన్నైలోని మేయర్ రామనాథన్ హాల్‌లో జరుగనున్నది. ఈ విందుకు దక్షిణాది సినీ, రాజకీయ, పారిశ్రామిక వర్గాలు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. విక్రమ్ కూతురు అక్షిత వివాహం కరుణానిధి మనవడు రంజిత్ జరిగింది. పెళ్లి తర్వాత వారు కరుణానిధి నుంచి ఆశీస్సులు తీసుకొంటున్న దృశ్యమిది అని ప్రముఖ ట్రేడ్ అనలిస్టు శ్రీధర్ పిళ్లై ట్వీట్ చేశారు. తెలుగులో ఘనవిజయం సాధించిన అర్జున్ రెడ్డి చిత్రంతో ధ్రువ్ తమిళ సినీ రంగ ప్రవేశానికి సిద్ధమవుతున్నాడు. ఈ చిత్రానికి బాలా దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. విక్రమ్ కూడా సినిమాలతో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం సామీ స్క్వేర్, ధ్రువ నక్షత్రం చిత్రాల షూటింగ్‌లో నిమగ్నమయ్యాడు. విక్రమ్ నటించిన స్కెచ్ చిత్రం వచ్చే ఏడాది రిలీజ్‌కు సిద్ధమవుతున్నది.







## సంగీతానికి వీడ్కోలు..

ఇంచుమించి 6 దశాబ్దాలు ఇప్పటి ఆయు:ప్రమాణం ప్రకారమైతే ఒక సాధారణ మానిషి జీవితకాలం... అన్ని సంవత్సరాలుగా పాడుతూనే ఉన్న ఆ స్వరం ఇక చాలు అంటూ ఇప్పుడు పాటకి వీడ్కోలు చెప్పింది. అవును జానకామ గా అభిమానులు పిలుచుకున్న గాయని ఎస్.జానకి ఇక పాడటం ఆపేస్తున్నానని చెప్పి అభిమానులని నిరాశలో ముంచేసింది. ఆమె తన సుస్వర ప్రస్థానానికి ఎక్కడ్కెతే శ్రీకారం చుట్టారో అక్కడే ముగింపు పలికారు. ప్రఖ్యాత గాయని ఎస్.జానకి. పలు చిత్రాలకు నేపథ్యగానాన్ని అందించిన ఆమె గత కొంతకాలంగా వేదికలపై పాటల్ని పాడటాన్ని నిలిపివేసిన విషయం విదితమే. ఒక సంస్థకు విరాళాలను సమకూర్చేందుకు ఆమె రాచనగరి మైసూరులో శనివారం రాత్రి జరిగిన తన చివరి సంగీత విభావరిలో పాల్గొన్నారు. తన సంగీత రవళులకు జన్మనిచ్చిన మైసూరులోనే ఈ ప్రస్థానానికి ముగింపు పలకడం ద్వారా ఈ పట్టణంపై మమకారాన్ని, కృతజ్ఞతను చాటుకున్నారు. తన 60 ఏళ్ల స్వర ప్రస్థానంలో 17 భాషలలో 48 వేల పాటలు పాడిన నైటింగేల్ ఆఫ్ సౌత్ ఇండియా గానానికి వీడ్కోలు పలికింది.ముందుగా ప్రకటించిన ప్రకారమే లెజెండరీ సింగర్ ఎస్.జానకి శనివారం మైసూరులో తన ఆఖరి పాటను పాడింది. తన సుస్వర ప్రస్థానానికి శ్రీకారం చుట్టిన మైసూరులోనే ముగింపు పలికింది గాన సరస్వతి. గాన కోకిల జానకి చివరగా గత సంవత్సరం ఓ మలయాళ చిత్రానికి నేపథ్య గానం చేశారు. అదే తన చివరి పాట అని ప్రకటించారు. ఆ తర్వాత ఆమె వేదికలపై ప్రదర్శనలను కూడా నిలిపివేశారు. అయితే ఆమె వీరాభిమానులు ప్రవీణ్ పవన్ నవీన్ల విన్నపం ప్రకారం ఓ స్వఛ్ఛేద సంస్థకు సహాయాన్ని అందించేందుకు చివరిసారిగా పాడేందుకు ఆమె అంగీకరించారు. మైసూరులో శనివారం రాత్రి జరిగిన తన చివరి సంగీత విభావరిలో పాల్గొని ఆహూతులను అలరించారు. మైసూరులో ప్రారంభించిన తన ప్రస్థానానికి అక్కడే ముగింపు పలికారు. దివంగత గాయకుడు పి.బి.శ్రీనివాస్తో కలిసి జానకి 1952లో మైసూరు నుంచే పాటలను పాడడం ప్రారంభించడం విశేషం.

## రోబో 2.0 పోస్టర్ మీద విమర్శలు!



రజనీకాంత్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 2.0 మూవీ ఆడియో వేడుక ఇటీవల దుబాయ్‌లో గ్రాండ్‌గా నిర్వహించిన సంగతి తెలిసిందే. దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫా సమీపంలో జరిగిన ఈ వేడుకకు వేలాది మంది రజనీకాంత్ అభిమానులు తరలివచ్చి గ్రాండ్ సక్సెస్ చేశారు. ఏఆర్ రెహమాన్ లైవ్ పెరార్మేన్స్‌తో పాటు ఇతర ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలతో కనీవినీ ఎరుగని రీతిలో ఈ వేడుక జరిగింది. ఈ చిత్రానికి రెహమాన్ అందించిన సంగీతం బ్లాక్ బస్టర్ హిట్ అయిందంటూ తాజాగా ఓ కొత్త పోస్టర్ విడుదల చేశారు. అయితే ఈ పోస్టర్ మీద చాలా దారుణమైన కామెంట్స్ వస్తున్నాయి. 2.0 సినిమాకు సంబంధించి తాజాగా విడుదలైన పోస్టర్ మీద దారుణమైన కామెంట్స్ వినిపిస్తున్నాయి. లైకా ప్రొడక్షన్స్ వారు ఈ సినిమా కోసం దాదాపు రూ. 500 కోట్లు వరకు ఖర్చు పెట్టారు. పోస్టర్ డిజైన్స్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇలాంటి చెత్త పోస్టర్ల వల్ల సినిమాపై ఇంప్రెషన్ పోతుంది అంటూ... అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఇపుడు విడుదలైన 2.0 పోస్టర్ కంటే మెర్సల్, తేరి, వివేగం లాంటి సినిమా పోస్టర్లు చాలా బెటర్ గా ఉన్నాయని, ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు, ఇకపై అయినా మంచి పోస్టర్లు రిలీజ్ చేయండి అంటూ అభిమానులు కోరుతున్నారు. కేవలం పోస్టర్ చూసి సినిమాను జడ్జి చేయవద్దు. 3డిలో ఈ లుక్ బావుంటుందని భావిస్తున్నాను. 3డిలో బాగా కనిపించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కలర్ కాంబినేషన్ ఈ విధంగా ఎంచుకుని ఉంటారని మరికొందరు అభిమానులు అభిప్రాయ పడుతున్నారు. ఈ పోస్టర్ డిజైన్స్ రజనీకాంత్ అభిమానులకు అస్సలు నచ్చడం లేదు. మంచి గ్రాఫిక్ డిజైనర్స్‌ను హైర్ చేసుకోండి ఫ్యాన్స్ సూచిస్తున్నారు.

## పేదవాడి సొంతింటి కలను నిజం చేసే బాధ్యత టిడిపి ప్రభుత్వానిదే

### అనకాపల్లి ఎంపి - ముత్తంశెట్టి

పాయకరావుపేట:- రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజల స్వంతింటి కలను నిజం చేసే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. పాయకరావుపేట మండలం పెదరాంబధ్రపురం,మంగవరం గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే వంగలపూడి అనిత సారధ్యంలో సోమవారం నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాలకు ఎంపి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా విచ్చేసారు. మంగవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలతోపాటు పలు వార్డుల్లో పర్యటించి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా స్వంతంగా ఇళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం ద్వారా ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ.1.50లక్షల నిధులు చాలటం లేదని, సిమెంట్ ,ఐరన్ రేట్లు పెరగటంతోపాటు తమకున్న ఆర్ధిక ఇబ్బందుల కారణంగా ఇంటి నిర్మాణాలు సగంలోనే ఆగిపోతున్నా యన్నారు.ఈ సమస్యపై ఎంపి మాట్లాడుతూ అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇదే సమస్యను తెలియజేస్తున్నార న్నారు.దీనిపై త్వరలోనే ముఖ్యమం త్రి చంద్రబాబుతో సమావేశమై అద నపు నిధుల మంజూరుకువున్న అవ కాశాలను పరిశీలించాలని విన్నవిస్తా నన్నారు.అలాగే గ్రామాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన వారకి స్థలంతోపాటు ఇళ్ళను మంజూరు చేసే బాధ్యత తమ ప్రభుత్వ తీసు కుంటుందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణాలకు పంచా యితిరాజ్ శాఖమంత్రి నారా లోకేష్ నిధులు మంజూరుకు హామీ ఇచ్చార న్నారు.త్వరలోనే అసంపూర్తిగాను న్న నిర్మాణాలను పూర్తి చేస్తామన్నా రు.ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు ఆసరాగా నున్న పార్టీ తెలుగుదేశం మాత్రమేన న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన మేధస్సుతో



రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపారన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఇంటికి 50 వేల రూపాయలు వరకూ ఇచ్చేవారని ప్రస్తుతం రూ.1.50లక్షలు ఇస్తున్నా మన్నారు.అలాగే రెండు వందల పించన్ కు బదులుగా ఐదురెట్లు పెంచి వెయ్యి,15వందల రూపాయ లు ఇస్తున్న ఘనత టీడిపి ప్రభుత్వానిదేనన్నారు.రైతు,డ్వాక్రా రుణమా ఫీతోపాటు సమాజంలో ఆర్థికంగా వెనుక బడినవారిని ఆదుకునేందుకు ఎస్సీ,బిసి,కాపు,బ్రాహ్మణ కులాలను ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలను అందించి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. పేద విద్యార్ధు లకు విదేశీ విద్యనందిస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటుచేసి రక్షిత నీటిని అందిస్తామన్నారు.అనంతరం గ్రామానికి చెందిన రాజుతోపాటు పలువురు ఎమ్మెల్యే అనిత సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు బోయిడి శ్రీను,గెడ్డం రమేష్ ,పెదిరెడ్డి శ్రీను, యాళ్ళ వరహాలబాబు, మజ్జూరి నారాయణరావు,చిక్కాల శ్రీను, గణ పర్తి రాజబాబు, మంగవరం సర్పంచ్ దేవవరపు ఆనంద్ కుమార్ , ఎంపిటి సి గంగారత్నం,కోనే కొండలరావు,శివ తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో బిజెపికి ఆదరణ

### కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు లోకులగాంధీ

కొయ్యూరు : విశాఖ మన్యంలో భారతీయ జనతా పార్టీకి ఆదరణ పెరుగుతుందని కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు లోకులగాంధీ అన్నారు. మండలంలో గల నెల్లిపూడి, కిష్టారం గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపి మండల కార్యదర్శి డి.రాజుబాబు, కె.నూకరాజుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వీరు చేరారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజ, గిరిజన మోర్చా అధ్యక్షుడు అరిమెల రాజు, యల్లంకి నారాయణమూర్తి, అర్జున్, కృష్ణంరాజు, రమేష్ పాల్గొన్నారు.

## వినూత్న పథకాలు ప్రారంభించండి: కలెక్టర్

పార్వతీపురం: జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వినూత్న పథకాలను ప్రారంభించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ సూచించారు. సోమవారం ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో మీ కోసం కార్యక్రమంలో భాగంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో వినూత్న కార్యక్రమాలు అమలు చేసి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని, ఈ పథకాలను ఇతర జిల్లాలో అమలు చేస్తారన్నారు. ప్రజాప్రయోజనకరమైన పథకాలను అమలు చేయాలన్నారు. ఐటిడిఎ పరిధిలో పెద్దఎత్తున 772 కి.మీ 450 రోడ్ల డబ్ల్యుబిఎం రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఉపాధి హామీ, ఎస్.డి.పి., గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 160 కిలోమీటర్ల మేరకు 90 రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. ఐటిడిఎ రిధిలో రూ. 30 కోట్లతో 30 తాగునీటి పథకాలు నిర్మిస్తున్నామని చెప్పారు. సబ్ ప్లాన్ మండలాల్లోని 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 24/7 ఆస్పత్రులుగా మార్చామన్నారు. ఎనిమిది మండలాల్లో ఓడిఎఫ్ఐ ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని స్పష్టం చేశారు. ఏజెన్సీలో ప్రత్యేకాధికారులను నియమించామని తెలిపారు. మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.15000/- చాలడం లేదని అధికారులు తనదృష్టికి తేవడంతో తక్కువ వ్యయంతో పూర్తయ్యే సాంకేతిక పరిజ్ఞానంతో మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు, గృహ నిర్మాణాలకు నిధుల కొరత లేదన్నారు. డిఆర్‌డిఎ నుండి అడ్వాన్సులు మంజూరు చేస్తామన్నారు. వ్యక్తిగత పథకాలు మంజూరుకు బ్యాంకులలో ఎదురవుతున్న సమస్యలపై టెలికాన్ఫరెన్సు నిర్వహిస్తామన్నారు. జిల్లా అధికారులు ప్రతి బుధవారం గ్రామాలు సందర్శించి పల్లెనిద్ర చేయాలని ఆదేశించారు. 25వేల మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని నవంబరు 3వ తేదీన మంత్రులతో ప్రారంభించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జడ్పీ సిఇఒ టి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మరుగుదొడ్లపై ఆత్మగౌరవ నిలయం అని రాయించాలని సూచించారు. 169 ఒడిఎఫ్ గ్రామాలు ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నాయని మరొక 196 గ్రామాలు ఒడిఎఫ్ సాధించినా ఆన్‌లైన్‌లో కనిపించడం లేదని వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పి.ఒ. డా.జి.లక్ష్మీశ, డిఆర్వో ఆర్.ఎస్.రాజకుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### శివలింగానికి జ్యోతిప్రజ్వలన చేస్తున్న సర్పంచ్

వేపాడ: కార్తీక మాసం రెండో సోమవారంను పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోంపురంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మకుమారీలచే ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రదర్శనను సర్పంచి ఎం. గంగరాజు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీల జిల్లా సమన్వయకర్త అన్నపూర్ణ మాట్లాడుతూ ఆధ్యాత్మిక రహస్యాలను వివరించారు. ప్రపంచంలో శాంతి నెలకొల్పడమే తమ ఆశయం అన్నారు.

# మళ్లీ కోహ్లీనే నంబర్ వన్



దుబాయ్: భారత క్రికెట్ జట్టు సారథి, పరుగుల మెషిన్ విరాట్ కోహ్లీ తిరిగి నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఐసీసీ తాజాగా వన్డే ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. తాజా ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా క్రికెటర్ ఏబీ డివిలియర్స్‌ను వెనక్కినెట్టి కోహ్లీ మరోసారి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను భారత్ 2-1తో దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో కోహ్లీ రెండు శతకాలతో మొత్తం 263 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డును సొంతం చేసుకున్నాడు. మరో పక్క భారత బౌలర్ బుమ్రా కూడా తన కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంకును సాధించాడు.తాజా బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో కోహ్లీ(889) తన కెరీర్‌లోనే అత్యుత్తమ పాయింట్లతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. భారత్ తరఫున అత్యధిక పాయింట్లు సాధించింది కోహ్లీనే కావడం విశేషం. 1998లో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందుల్కర్ 887 పాయింట్లు సాధించాడు. ఈ ఏడాది ఆరంభంలో కోహ్లీ ఆ రికార్డును అధిగమించాడు. డివిలియర్స్(872), డేవిడ్ వార్నర్(865) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రోహిత్ శర్మ(7), ధోనీ (11), శిఖర్ ధావన్(15) టాప్-20లో చోటు దక్కించుకున్నారు. అగ్రస్థానం కోల్పోయిన పది రోజుల్లోనే కోహ్లీ తిరిగి తన స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.

బౌలర్ల జాబితాలో బుమ్రా మూడు స్థానాలు ఎగబాకి తన కెరీర్‌లోనే అత్యుత్తమంగా మూడో ర్యాంకును సొంతం చేసుకున్నాడు. అక్షర్ పటేల్(8), భువనేశ్వర్ కుమార్(15) మాత్రమే టాప్ 20లో చోటు దక్కించుకున్నారు. జట్టు ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా(121) అగ్రస్థానంలో కొనసాగుతుండగా భారత్(119) రెండో స్థానంలో నిలిచింది.

## హైదరాబాద్ క్రికెటర్ ఎంవీ శ్రీధర్ కన్నుమూత



హైదరాబాద్: హైదరాబాద్ మాజీ రంజీ క్రికెటర్ ఎంవీ శ్రీధర్ ఇకలేరు. నగరంలోని స్టార్ హాస్పిటల్లో సోమవారం ఆయన గుండెపోటుతో కన్నుమూశారు. మృతదేహాన్ని జూబ్లీహిల్స్‌లోని స్వగృహానికి తరలించారు. ఆటకు వీడ్కోలు పలికిన తర్వాత ఆయన హైదరాబాద్ క్రికెట్ సంఘం కార్యదర్శిగా పనిచేశారు. బీసీసీఐ మేనేజర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1988-1999 మధ్యకాలంలో ఆయన 97 ఫస్ట్‌క్లాస్ మ్యాచులాడి 6,701 పరుగులు చేశారు. 21 శతకాలు, 27 అర్ధశతకాలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత పరుగులు 366. ఆయన మృతిపట్ల హైదరాబాద్, బీసీసీఐ క్రికెట్ పెద్దలు సంతాపం ప్రకటించారు.

# గీతం దంతవైద్య విద్యార్థుల సాంస్కృతిక ఉత్సవం



సాగర్‌నగర్: గీతం దంతవైద్య కళాశాల- ఆస్పత్రికి చెందిన బిడిఎస్ విద్యార్థుల ఆద్వర్యంలో సాంస్కృతిక ఉత్సవ్ సోమవారం ఘనంగా నిర్వహించారు

దాదాపు రెండువందల మందికి పైగా దంతవైద్య విద్యార్థులు హజరైన ఈ యువజనోత్సవంలో రంగోలి,మెహందీ, ట్రెజర్ వంటి కార్యక్రమాలతో పాటు ఫ్యాషన్ షో, ఫ్లాష్ మాబ్ లతో విద్యార్థులు హుషారెత్తించారు.

విద్యార్థులలోని సృజనాత్మకతంను వెలికి తీయడానికి ఈ తరహ కార్యక్రమాలు ఉపయోగపడతాయని దంతవైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.గంగాధర ప్రసాద్ పేర్కొన్నారు.ఈ యువజనోత్సవంలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ఆయిన బహుమతులను అందజేశారు





# పేరం గ్రూప్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక వెంచర్లు

**- కష్టమర్ల ఆదరాభిమానాలే సంస్థకు పెట్టనికోట - పేరం గ్రూప్ సంస్థ సీఈఓ**

విశాఖపట్నం : తాము అందించే నిజాయితీ, సేవా తత్పరతమే తమ సంస్థ విజయానికి మూల కారణమని పేరం గ్రూప్ సంస్థ సిఇఓ హరిబాబు ఒక పత్రికా ప్రకటనో పేర్కొన్నారు. సోమవారం తాను పత్రికా ప్రకటన విడుదల చేశారు. పేరం గ్రూప్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన నూతన లేఅవుట్ పేరం ఆదిత్య గ్రాండ్ ఎలైట్ పేరిట నూతన వెంచర్‌ను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఘనంగా భూమి పూజ నిర్వహించారు. కష్టమర్ల ఆదరాభిమానాలే తమ పేరం గ్రూప్‌నకు మూలధనం అని పేర్కొన్నారు. తమ సంస్థ పేర నూతన వెంచర్లను వివిధ ప్రాంతాలలో ప్రారంభించడంలో తమ కేంతో ఆనందంగా ఉందని అన్నారు. తామందించే నిజాయితీతో కూడిన అత్యాధునికమైన వసతులతో పాటు కష్టమర్ల ఆదరాభినాలే పెట్టని కోటలన్నారు. తమ సేవల్ని, తాము ప్రవేశపెట్టిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవడంలో ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నట్లు పేరం గ్రూప్ సంస్థ సిఇఓ హరిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు మహేష్ యరపతినేని, శ్రీమతి గాయని మహేష్, దేవసేన హరిబాబు మరియు మార్కెటింగ్ హైపవర్ కమిటీ ప్రధాన సభ్యులు బల్లా శ్రీనివాస్, సత్యనారాయణ, హరికుమార్, కిశోర్, గుప్తేష్ తదితరులు పాల్గొన్నారు.



# డయల్ యువర్ కమిషనర్‌కు 21 ఫిర్యాదులు

విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 21 ఫిర్యాదులు అందాయి. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి 3, రెండవ జోన్‌కు సంబంధించి నాలుగు, మూడవ జోన్‌కు సంబంధించి ఐదు, నాలుగవ జోన్‌కు సంబంధించి నాలుగు, ఐదవ జోన్‌కు సంబంధించి మూడు, ఆరవ జోన్‌కు సంబంధించి ఒకటి, ప్రధాన ఇంజనీరు విభాగానికి సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## జివిఎంసి గ్రీవెన్సుకు 132 ఫిర్యాదులు

విశాఖపట్నం: జివిఎంసి ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోనల్ కార్యాలయాలలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 132 ఫిర్యాదులు అందాయి. కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 132 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 41 ఫిర్యాదులు అందాయి.

# యుద్ధ సన్నాహాల్లో ఉత్తరకొరియా...



ప్యాంగ్ యాంగ్: ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ యుద్ధ సన్నాహాలు చేస్తున్నారు. యుద్ధం వస్తే ఎలా ఖాళీ చేయాలన్నదానిపై డ్రిల్స్ నిర్వహించారు. వాటిని అధ్యక్షుడు కిమ్ స్వయంగా పర్యవేక్షించారు. అణు యుద్ధానికి కిమ్ సన్నాహాలు చేస్తున్నారు. రాత్రిపూట లైట్లను సయితం ఆపేస్తామని ఆయన చెప్పారు. శత్రువుకు తమ జాడ కూడా తెలియకుండా దొంగ దెబ్బ తీస్తామని కిమ్ అన్నారు. ఇప్పటివరకు ఇలాంటి డేంజరస్ డ్రిల్స్ చేయలేదని ఉత్తరకొరియా సైనికాధికారులు చెప్పారు. అయితే 2003లోనూ ఉత్తరకొరియా ఇలాంటి కసరత్తే చేశారని మరికొందరు సైనికాధికారులు వెల్లడించారు. అయితే ఈ స్థాయిలో మాత్రం డ్రిల్స్ చేయలేదన్నారు.

రెండో కొరియన్ యుద్ధానికి సిద్ధాంగా ఉండాలంటూ ఇప్పటికే ప్రజలకు కిమ్ పిలుపు ఇచ్చారు. 1950లో ఉత్తర, దక్షిణ కొరియా మధ్య తొలి కొరియన్ వార్ జరిగింది. ఇప్పుడు మళ్లీ యుద్ధం తప్పదని కిమ్ సంకేతాలు ఇచ్చారు. ఉత్తర కొరియా ఒకవేళ విధ్వంసకాండకు దిగితే ఆసియా దేశాలన్నీ తమ అణ్వాయుధాలను తీయాల్సి ఉంటుందని అమెరికా రక్షణ నిపుణులు అన్నారు. ఆసియా దేశాలన్నీ ఒకే తాటిపైకి రావాలని ఆయన పిలుపు ఇచ్చారు. కిమ్ మెడలు వంచాలని అన్నారు. అమెరికా-ఉత్తరకొరియా మధ్య యుద్ధం వచ్చేలా ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు తెలిపారు. ఇరు దేశాలు అహంకారం తగ్గించుకోవాలని కోరారు. అయితే ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం మాత్రం తగ్గలేదు. ట్రంప్, కిమ్ ఒకరినొకరు రెచ్చగొట్టుకుంటున్నారు.

మరోవైపు 17 వేల మందికిపైగా అమెరికన్, 50 వేల మంది దక్షిణకొరియా సైనికులు ఇటీవల మిలటరీ డ్రిల్స్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పరిణామం ఉత్తరకొరియాలో ఆందోళన పెంచింది. దంతో గత రెండు నెలల నుంచి కిమ్ రెచ్చిపోతున్నారు. అయితే అమెరికా మాత్రం కిమ్‌కు అంత సీన్ లేదంటోంది.

# షోయబ్-సానియాల ట్వీట్లు వైరల్

లాహోర్ : శ్రీలంకతో జరిగిన టి20 సిరీస్‌లోను పాకిస్తాన్ 30తో క్లీన్‌స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఆదివారం జరిగిన చివరి టి20 పోరులో పాక్ 36 పరుగుల తేడాతో లంకపై గెలిచి సిరీస్ ను క్లీన్ స్వీప్ చేసింది.. మొదట పాకిస్తాన్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. షోయబ్ మాలిక్ (51; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఉమర్ అమిన్ (45; 3 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడి పాక్ విజయంలో సహకరించారు. అయితే దీనిలో భాగంగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డులను షోయబ్ మాలిక్ గెలుచుకున్నాడు. అయితే మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గెలుచుకున్న మాలిక్ కు బైక్ ను బహుమతిగా ఇచ్చారు. ఈ మేరకు తన భర్త షోయబ్ మాలిక్ బైక్ పై ఉన్న ఫొటోను భార్య సానియా మీర్జా ట్వీట్ చేసింది. దానికి మనం బైక్ పై రైడ్ కి వెళదామా?అంటూ హిందీలో ఒక క్యాప్షన్ ఇచ్చింది. దీనికి



స్పందించిన మాలిక్.. 'స్వీట్ హార్ట్ తొందరగా సిద్ధం అవ్వు' అంటూ రిప్లే ఇచ్చాడు. అప్పుడు మాలిక్ మరో ఫొటో ట్వీట్ చేశాడు.

తన గెలుచుకున్న బైక్ పై సహచర క్రికెటర్ షాదబ్ ఖాన్ ఎక్కించుకున్న ఫొటోను పోస్ట్ చేశాడు. దానికి సానియా బదులిస్తూ.. 'సీటు ఖాళీ లేదా? నో ప్రాబ్లం' అంటూ భర్త షోయబ్ ను ఆట పట్టించింది. ఇలా చాలాకాలం తర్వాత వీరిద్దర మధ్య ట్వీట్ల ద్వారా సాగిన సంభాషణ ఇప్పుడు వైరల్ గా మారింది.




# నగర స్వచ్ఛత - సుందరీకరణకు ప్రాధాన్యతనివ్వండి

- పోస్టర్ రహిత విశాఖగా రూపొందించండి
- ఆర్టీసీ కాంప్లెక్స్ డ్రెయిన్లను తక్షణం మరమ్మతు చేయండి
- ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకొండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: నగర స్వచ్ఛత - సుందరీకరణకు ప్రాధాన్యతనివ్వాలని జివిఎంసి కమిషనర్ హరనారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా సోమవారం కాలినడకన 19, 27 వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు మార్జిన్, గ్యాప్‌లను పూర్తి చేయాలని కోరారు. డ్రెయిన్లను పరిశుభ్రపరచాలని, నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైన చోట బోర్డులకు, ఫుట్‌పాత్‌లకు మరమ్మతులు నిర్వహించాలని పేర్కొన్నారు అదేవిధంగా ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు లేకుండా చూడాలని, లేకుంటే జరిమాన విధించాలని ఆదేశించారు.

జి.వి.ఎం.సి. గాంధీ బొమ్మ ప్రాంతంలో ప్రాజెక్ట్ పైప్‌లైన్ మరమ్మతు పూర్తి చేయాలని,





ఆర్టీసీ కాంప్లెక్స్ కాలువను త్వరితగతిన మరమ్మతులు నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఫిష్ మార్కెట్ వద్ద ఫుట్‌పాత్‌ను ఆక్రమించి నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్లను రెగ్యులేట్ చేయాలని ఆదేశించారు. పోస్టర్ రహిత విశాఖగా రూపొందించాలని అభిలషించారు. నిరంతర కృషి, పర్యవేక్షణతోనే స్వచ్ఛ విశాఖ సాధన సాధ్యపడుతుందని పేర్కొన్నారు.

పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, ఇ.ఇ. కేశవరెడ్డి, గణేష్ కుమార్, ఎఎంఓహెచ్ డా॥ వి. సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరావు, అప్పారావు, ఏసిడి సత్యనారాయణ, ఎఇ వాటర్ వర్క్స్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com